# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 14 మే 2024 | సంపుటి: 17 | సంచిక: 64 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం అద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ప్రధాని మోడీ మతపర ప్రసంగాలు

చర్యలకు ఈసీని ఆదేశించాలంటూ పిటిషన్ మెరిట్ లేదంటూ తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు



న్యూఢిల్లీ,మే13: లోక్‌సభ ఎన్నికల్లో మతపరమైన విభజన ప్రసంగాలు చేయడం ద్వారా ఎన్నికల ప్రవర్తనా మిగతా 2లో..

## ఎన్డీయే కూటమి 190 స్థానాలకే పరిమితం

ఇండియా కూటమిదే ఆధిక్యమన్న మమత



కోల్‌కతా,మే13: కేంద్రంలో నరేంద్ర మోదీ సారధ్యంలోని కాషాయ కూటమిని మట్టికరిపించి విపక్ష ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకొస్తామని పశ్చిమ బెంగాల్ మిగతా 2లో..

### పలు రాష్ట్రాల్లో నాలుగో విడత

# పోలింగ్

## బెంగాల్‌లో హింసాత్మకంగా పోలింగ్

బీజేపీ అభ్యర్థి దిలీప్ ఘోష్ కాన్వాయ్‌పై రాళ్ల దాడి

బారామతిలో ఈవీఎంలు భద్రపరచిన గోడౌన్లలో సిసిటీవీలు ఆఫ్

ఈవీఎంల భద్రతపై సుప్రియా సూలే ఆందోళన






న్యూఢిల్లీ,మే13: లోక్‌సభ ఎన్నికల నాలుగో విడత పోలింగ్ ప్రశాంతంగా మొదలయ్యింది. 9 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలోని 96 నియోజకవర్గాల్లో చురుకుగా కొనసాగుతోంది. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట వరకూ 40.32 శాతం పోలింగ్ నమోదైంది. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన గణాంకాల ప్రకారం, పశ్చిమబెంగాల్‌లో అత్యధికంగా 51.87 శాతం పోలింగ్ నమోదు కాగా, జమ్మూ కశ్మీర్‌లో అత్యల్పంగా 23.57 శాతం నమోదైంది. మధ్యప్రదేశ్‌లో 48.52 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 40.26 శాతం, తెలంగాణలో 40.38 శాతం, బీహార్‌లో 34.43, జార్ఖండ్‌లో 43.8 శాతం, ఒడిశాలో 39.30 శాతం, మహారాష్ట్రలో 30.85, ఉత్తరప్రదేశ్‌లో 39.68 శాతం పోలింగ్ నమోదైంది. లోక్‌సభ స్థానాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీ స్థానాలు, ఒడిశాలోని 28 అసెంబ్లీ స్థానాలకు కూడా ఆదివారంనాడు పోలింగ్ జరుగుతోంది. కాగా, ఆదివారం పోలింగ్ జరుగుతున్న మొత్తం 96 లోక్‌సభ స్థానాల్లో ఆంధ్రప్రదేశ్‌లో 25, తెలంగాణలో 17, ఉత్తరప్రదేశ్‌లో 13, మహారాష్ట్రలో 11, మధ్యప్రదేశ్‌లో 8, పశ్చిమబెంగాల్‌లో 8, బీహార్‌లో 5, జార్ఖండ్, ఒడిశాలో చెరో ఐదు, జమ్మూకశ్మీర్‌లో ఒక లోక్‌సభ స్థానం మిగతా 3లో..

# తెలంగాణలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

చెదురుమదురు ఘటనల మధ్య ముగిసిన పోలింగ్

పోలింగ్ శాతంపై నేడు స్పష్టత వచ్చే అవకాశం



75శాతం వరకు నమోదైనట్లు అంచనా

హైదరాబాద్‌లో అతి తక్కువగా పోలింగ్ నమోదు

అమరచింతలో మొరాయించిన ఇవిఎంలు

కొడంగల్‌లో ఓటేసిన సిఎం రేవంత్ రెడ్డి

రామ్‌నగర్‌లో గవర్నర్ దత్తాత్రేయ దంపతుల ఓటు

చింతమడకలో ఓటేసిన కేసీఆర్ దంపతులు

ఓటేసిన మంత్రులు, అభ్యర్థులు, సినీ ప్రముఖులు

ఎపిలో భారీగా తరలివచ్చి ఓటేసిన ప్రజలు

హైదరాబాద్/అమరావతి,మే13: హింసాత్మక ఘటనల మధ్య తెలుగు రాష్ట్రాల్లో సాయంత్రం 6గంటలకు పోలింగ్ సమయం ముగిసింది. 6గంటల సమయానికి క్యూలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఓటరు చైతన్యం వెల్లివిరిసింది. ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లోనూ ఉత్సాహంగా ప్రజలు ఓటింగ్‌లో పాల్గొన్నారు. దీంతో గతంలో కంటే పోలింగ్ శాతం పెరుగుతుందని ఎన్నికల అధికారులు అంచనా వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి ఉండటంతో రాత్రి 10 గంటల వరకు కొనసాగే అవకాశం కనిపిస్తోంది. పోలింగ్ సమయం ముగిసే సరికి దాదాపు75 శాతం మిగతా 2లో..

## వందరోజుల పాలనకు ఈ ఎన్నికలు రెఫరెండం

ఇండియా కూటమి విజయం సాధిస్తోంది

75 ఏళ్ల మోడీకి పదవి ఎలాఇస్తారు?

మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కొడంగల్,మే13: సెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 33.5 శాతం ఓట్లు వచ్చాయని.. ఈ ఎన్నికల్లో అంతకు మించివస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు తమ వందరోజుల పాలనకు రెఫరెండమని తెలిపారు. బీజేపీ కూడా ఈ ఎన్నికలు మోదీ పాలనకు రెఫరెండం అని చెబుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొడంగల్‌లో మిగతా 3లో..

## ఇడి వెంటాడే వారిని ఎన్నుకోవద్దు

సచ్ఛీలురకే ఓటాయాలన్న అన్నాహజారే

ముంబై,మే13: అరవింద్ కేజ్రీవాల్ గురువు, సామాజిక కార్యకర్త అన్నా హజారే ఈరోజు ఆయన శిష్యుడిని టార్గెట్ చేశారు. ఒకప్పుడు అవినీతికి వ్యతిరేకంగా కలిసి పోరాడిన అన్నా హజారే మద్యం కుంభకోణంపై కేజ్రీవాల్‌పై విరుచుకుపడ్డారు. ఓటు వేసిన అనంతరం అన్నా హజారే ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. దేశ రాజకీయాలు తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా.. ప్రతి ఒక్కరూ సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు. తమ వెనుక ఈడీ ఉన్న వారిని ఎప్పుడూ ఎన్నుకోవద్దని అన్నారు.దేశం యొక్క 'కీ' ఓటర్ల చేతిలో ఉంది.. ఈ కీని కుడి చేతుల్లోకి ఇచ్చి సరైన పద్ధతిలో మిగతా 2లో..

## ఎన్నికల నిబంధన ఉల్లంఘించిన రేవంత్ రెడ్డి

అతనిపై చర్యలకు ఈసికి రఘునందన్ ఫిర్యాదు

దుబ్బాక,మే13: సీఎం రేవంత్ రెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారని మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. ఓటేసేందుకు వెళ్లి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి రాజకీయాల గురించి మాట్లాడారని ఆయన విమర్శించారు. దేశ మిగతా 3లో..



## నేడు వారణాసిలో ప్రధాని మోడీ నామినేషన్

కాశీ వీధుల్లో మోడీ భారీ రోడ్‌షో

వారణాసి,మే13: ఉత్తర్ ప్రదేశ్‌లోని వారణాసి నియోజకవర్గం నుంచి మూడోసారి పోటీ చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం సాయంత్రం నగరంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షో ప్రారంభించడానికి ముందు లంక ప్రాంతంలోని మాలవ్య చౌరస్తా వద్ద ఉన్న విద్యావేత్త, సంఘ సంస్కర్త మదన్ మోహన్ మాలవ్య విగ్రహానికి ప్రధాని మోడీ పూలమాల వేసి నివాళులర్పించారు. మంగళవారం నామినేషన్ పత్రాలు దాఖలు మిగతా 3లో..

### సిఎం పదవి నుంచి తొలగించాలనడం

# అవివేకం

కేజ్రీవాల్‌కు వ్యతిరేక పిటిషన్‌పై సుప్రీం వ్యాఖ్య

ఇండియా కూటమి విజయం సాధిస్తే.. మేలే

జూన్ 5ననే జైలు నుంచి బయటకు వస్తా

కేజ్రీవాల్ ఆశాభావం



న్యూఢిల్లీ,మే13: కేజ్రీవాల్‌ని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించాలని వేసిన పిటిషన్‌ని సర్వోన్నత న్యాయస్థానం సోమవారం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీఎం కేజ్రీవాల్‌ని ఈడీ, సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆయన ఇటీవలే బెయిల్‌పై బయటకి వచ్చారు. అయితే జైలు శిక్ష అనుభవిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి పదవికి అనర్హుడని పేర్కొంటూ కాంతి భాటీ అనే వ్యక్తి ఏప్రిల్‌లో ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ విచారణకు హైకోర్టు నిరాకరించడంతో ఆయన సుప్రీం తలుపు తట్టారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. కేజ్రీవాల్‌ని సీఎం పదవి నుంచి తొలగించాలని అడిగే చట్టపరమైన హక్కు పిటిషనర్‌కి లేదని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. దీంతో కేజ్రీవాల్‌కి భారీ ఊరట లభించినట్లైంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మిగతా 3లో..

## బీఆర్ఎస్ కార్యకర్తల కృషి అమోఘం

పార్లమెంట్ ఎన్నికల్లో గట్టిగా కృషిచేశారు

అభినందనలు తెలిపిన కేటీఆర్, హరీష్‌రావు

హైదరాబాద్,మే13: లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీకి అద్భుతమైన ఫలితాలు వస్తాయని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన అనంతరం మిగతా 2లో..



# సజావుగా ఎన్నికలు..



హైదరాబాద్,మే13: తెలంగాణలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగాయని రాష్ట్ర ఎన్నికల అధికారి(సీఈవో) వికాస్ రాజ్ వెల్లడించారు. శాంతి భద్రతల సమస్య తలెత్తలేదన్నారు. మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు భారీగా వచ్చారని పేర్కొన్నారు. ఇంకా 13, 14 వందల పోలింగ్ స్టేషన్లో ఇంకా పోలింగ్ నడుస్తోందని తెలిపారు. ఉదయం నుంచి పోలింగ్ మంచిగా జరిగిందన్నారు. తెలంగాణలో సాయంత్రం 5 గంటల వరకు 61.16 శాతం పోలింగ్ నమోదైందని.. అత్యధికంగా మెదక్‌లో 71.33 శాతం పోలింగ్ నమోదు కాగా.. అత్యల్పంగా హైదరాబాద్‌లో 39.17 శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు. కేంద్ర ఆధ్వర్యంలో ఉండే యాప్‌లలో 415 ఫిర్యాదులు రాగా.. వేర్వేరు ప్రాంతాల్లో 38 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయన్నారు. 225 ఫిర్యాదులు సీ విజిల్ యాప్ ద్వారా వచ్చాయన్నారు. భారీ బందోబస్తుతో స్ట్రాంగ్‌రూమ్స్‌లో ఈవీఎంలను భద్రపరుస్తామన్నారు. ఈవీఎంలలో సమస్య వస్తే వెంటనే రీప్లేస్ చేశామని.. సాయంత్రం ఐదు గంటలకు వచ్చిన పోలింగ్ శాతం అంచనానే అంటూ సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. రాత్రి 7 గంటల తర్వాత కచ్చితమైన పోలింగ్ శాతం వస్తుందని.. మంగళవారమే పూర్తి పోలింగ్ శాతం వస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు 330 కోట్లు సీజ్ చేశామన్నారు. 44 కౌంటింగ్ కేంద్రాలు ఉన్నాయని.. జనరల్ అబ్జర్వర్స్ ఇచ్చే నివేదిక మేరకు ఎక్కడైనా రీపోలింగ్ అవసరమా లేదా నిర్ణయిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా పోలింగ్ కేంద్రాల్లో ప్రజల స్వచ్ఛందంగా ఓటు వేయడానికి వచ్చారన్నారు. ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో భారీ సంఖ్యలో క్యూలైన్లో ఓటర్లు ఉన్నారన్నారు. ఆదివారం మధ్యాహ్నం వర్షం కారణంగా పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రానికి చేరడానికి కొంత ఆలస్యమైందని తెలిపారు. వర్షం కురిసినప్పటికీ ఎక్కడా ఇబ్బంది లేకుండా పోలింగ్ సిబ్బంది సరైన సమయానికి పోలింగ్ను స్టార్ట్ చేశారన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో మిగతా 3లో..

## మొబైల్ టిఫిన్ సెంటర్‌ను ఢీకొన్న బస్సు

ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

జనగామ,మే13: జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మొబైల్ టిఫిన్ సెంటర్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొడంతో ముగ్గురు దుర్మరణం చెందారు. ఈ విషాదకర సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లిలో చోటు చేసుకుంది.

మిగతా 3లో..

# సంపాదకీయం

## ఎన్నికల సంస్కరణలు తక్షణావశ్యకం !

దేశవ్యాప్తంగా నాలుగోవిడత ఎన్నికలు ఉత్సాహంగా సాగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పార్లమెంట్ ఎన్నికలతో పాటు, ఎపిలో అసెంబ్లీ ఎన్నికలకు ఓటేసేందుకు ప్రజలు బారులు తీరారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రజలు ఓటేసేందుకు సొంతూళ్లకు వెళ్లడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. అయినా ఓటర్లు ఇంకా ఇల్లు విడిచి బయటకు రావాడానికి వెనకాడడం సహించరాని నేరంగా పరిగణించాలి. ఓటర్లు అంతా నూటికినూరు శాతం కాకున్నా కనీసం 90శాతం మంది ఓటేస్తేనే ప్రజల పూర్తి అభిప్రాయం తెలుస్తుంది. ఇందుకోసం కఠిన చట్టాలను తీసుకుని రావాలి. ఓటేయడం ఖచ్చితం చేయాల్సిన ఆగత్యం వరుస ఎన్నికల్లో ఓటింగ్ శాతాలను బట్టి తెలుస్తోంది. ఇప్పటికే మూడుదశల్లో ఎన్నికలు ముగిసాయి. ఈ ఎన్నికల్లో కూడా 70శాతం పోలింగ్ కూడా నమోదు కాలేదు. నాలుగో విడత కూడా మందకొడిగానే పూర్తి కావచ్చింది. ప్రజలు ఎవరికి అధికారం కట్టబెట్టాలో తీర్పునిచ్చారు. మరో మూడు విడుతల్లో జూన్ 1 వరకు ఎన్నికలు జరుగనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెల్లడితో ఎవరు అధికారంలోకి రాబోతున్నారో తేలనుంది. ఈ మూడు విడతల్లో అయినా మరింత ఉత్సాహంగా ఓటేసేలా ప్రజలు ముందుకు రావాలి. ఇకపోతే ఎన్నికల చట్టంలో మార్పులు రావాల్సిన అవసరం ఉందని ఇన్నేళ్లుగా వస్తున్న ఓట్ల పండగలను బట్టి గమనించవచ్చు. ప్రధానంగా పటిష్టమైన ఓటురాకార్డు..పర్మినెంట్‌గా ఉండేలా చర్యలు తీసుకోవాలి. మనిషి మరణించేవారకు ఓటును ఆధార్, పాన్‌లాగా దాచుకునేలా పటిష్టం చేయాలి. అలాగే ఓటు వేయడం అన్నది విధిగా చేయాలి. ఇంట్లో కూర్చుని ఓటేయకపోవడాన్ని నేరంగా పరిగణించాలి. ఈ రెండూ చేస్తే కొంత మార్పు రావచ్చు. ఇకపోతే రాజకీయ పార్టీల ప్రలోభాలను అరికట్టాలి. డబ్బుల పంపిణీ, గిఫ్టుల పంపిణీ చేస్తే పార్టీల గుర్తు రద్దు చేసేలా చేయాలి. అట్టహాసంగా సభలు పెట్టే దానిని కూడా నియంత్రించాలి. సోషల్ మీడియా, టివి రంగం అందుబాటులోకి వచ్చింది కనుక ప్రచారం పరిమితం చేయాలి. జనాలను అదేపనిగా లక్షల సంఖ్యలో తరలించి భారీ బహిరంగ సభలను నిర్వహించే పద్దతిని నిర్మూలించగలగాలి. ఎన్నికలను రాజకీయ పార్టీలు ఖరీదైనవిగా చేస్తూ పోతున్నాయి. సామాన్యులు పోటీ చేయకుండా అడ్డుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నేరస్థులు, గుండాలు, డబ్బున్న వారు మాత్రమే పోటీ చేయగలుగుతున్నారు. ఇకపోతే జనాభా నియంత్రణ కూడా ఇందులో జోడించాలి. అత్యధిక మందిని కంటున్న వారిపై ఆంక్షలు పెట్టాలి. అలాంటివారు పోటీచేయకుండా, ఓటేయకుండా చేయాలి. ఎన్నికల సంస్కరణలపై కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వం చర్చించాలి. పటిష్టమైన ఎన్నికల విధానం రావాలి. అలా వచ్చిన తరవాత ఎన్నికైన వారు ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకునేలా మన వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఈ క్రమంలో ఇప్పటికైనా పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యయుతంగా చర్చలకు అవకాశం రావాలి. ప్రధానంగా కేంద్ర రాష్ట్రాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. కేంద్ర,రాష్ట్రాల్లో ఏ పార్టీ ప్రభుత్వాలు ఉన్నా ప్రజాస్వామ్యం దెబ్బతినరాదు. ప్రజల తీర్పును అపహాస్యం చేయరాదు. ప్రజలిచ్చిన తీర్పును గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను కాపాడడంతో పాటు సంబంధాలను బలపర్చాలి. కేంద్ర,రాష్ట్ర సంబంధాలు, సమాఖ్య వ్యవస్థపై జరుగుతున్న దాడి, గవర్నర్ వ్యవస్థ ద్వారా కేంద్రం పెత్తనం చెలాయించేలా చేస్తున్న ప్రయత్నాల ను అడ్డుకునేలా చట్టాలు రావాలి. ఇప్పుడు దేశవ్యాప్తంగా ఈ అంశాలపై చర్చ చేయాలి. ప్రాంతీయపార్టీలు ఇవే అంశాలపై ఆందోళన చెందుతున్నాయి. దీనిపై ఉమ్మడిగా పోరాడాలన్న ప్రయత్నాలు వ్యక్తం అవుతున్నా సంఘటితం కాలేకపోతున్నాయి. ప్రాంతీయ పార్టీల మధ్య సంఘటితం కావాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా సిఎంలు ఏకాభి ప్రాయానికి రావాల్సి ఉంది. నిజానికి గవర్నర్ వ్యవస్థను కాంగ్రెస్ బాగా భ్రష్టు పట్టించింది. దీనిని రద్దు చేయాలన్న అభిప్రాయం ఉంది. రాజకీయపార్టీలు ముందుగా ఈ విషయంలో చర్చచేయాల్సి ఉంది. మన రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితాలుగా విభజించారు. పంచాయత్‌రాజ్ చట్టం ఆమోదించిన తర్వాత, స్థానిక స్వపరిపాలన సంస్థలకు హక్కులు ఇవ్వబడ్డాయి. వాటికి అధికారాలు కేటాయించబడ్డాయి. గ్రామాలు అభివృద్ధి చెందాలి. గ్రామాల అభివృద్ధితో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుంది. దేశంలోని గ్రామాలు, రాష్ట్రాల అధికారాలను నిర్వీర్యం చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తున్న తీరు సరికాది. ఇది రాజ్యాంగానికి విరుద్ధం. కేంద్రం తరచూ రాజ్యాంగం నిర్వచించిన అధికార పరిధిని ఉల్లంఘిస్తోంది. కేంద్ర తన పరిధిని విస్తరించే క్రమంలో రాష్ట్రాల అధికారాలను ఆక్రమించాలని చూస్తోంది. ఇది కాంగ్రెస్ హయాంలోనూ జరిగింది. ఇప్పుడు మోడీ హయాంలో నిత్యం జరుగుతోంది. నిజానికి కేంద్ర, రాష్ట్ర సంబంధాలు బలహీనపడ్డాయి. అందుకు కేంద్రంలోని మోడీ సర్కార్ ప్రభుత్వమే కారణమని చెప్పుకోవాలి. రాజ్యకాంక్ష విస్తరణతో రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారు. జాతీయ విధానాలను తుంగలో తొక్కారు. రాష్ట్రాలన్ని కలిస్తేనే దేశం అవుతుంది. అలాంటి రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ప్రతి దానికీ బిచ్చం ఎత్తుకునేలా పరిస్థితి తీసుకుని వచ్చారు. అలాగే రాష్ట్రాలు, స్థానిక సంస్థలను లొంగదీసుకునే ఉద్దేశ్యంతో వాటిని నిర్వీర్యం చేస్తున్నారు. కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకి రావాల్సిన నిధులు సక్రమంగా విడుదల కావాలి. ఏ పనులకు కేటాయించిన నిధులు అవి పూర్తి చేసేలా చూడాలి. రానున్న కొత్త ప్రభుత్వం రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని పార్లమెంట్ వేదికగా అన్ని అంశాలు చర్చించాలి. రాష్ట్రాలు లేవనెత్తే అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పార్లమెంటులో చట్టాలను ఎటువంటి చర్చ లేకుండా ఆమోదించుకుంటున్న తీరు గత పదేళ్లుగా చూస్తున్నాం. ప్రతిపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాల్లో రాజ్‌భవన్ ద్వారా సమాంతర ప్రభుత్వాన్ని నడపాలని చూసారు. ఇలా ప్రతి అంశాన్ని చర్చించి అందుకు అనుగుణంగా మన ఎన్నికల సంఘాన్ని ,రాజ్యాంగాన్ని బలోపేతం చేసి భారత ప్రజాస్వామ్యాన్ని ఆదర్శంగా నిలపాలి.

## బీఆర్ఎస్ కార్యకర్తల కృషి అమోఘం

మొదటిపేజీ తరువాయి..



తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్లు,తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించిన క్షేత్రస్థాయి పార్టీ శ్రేణులు అందరికీ కేటీఆర్ హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు. ఎదురుదెబ్బలు ఎన్ని కొట్టావన్నది కాకుండా.. ఇప్పటి పరిస్థితుల్లో ఎన్ని ఎదురుదెబ్బలు తిన్నా.... ఆ సవాళ్లను ఎదుర్కొనీ తిరిగి నిలబడి పోరాటం చేశామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన తర్వాత తిరిగి బలంగా నిలబడి కొట్లాడటం ఆషామాషి వ్యవహారం కాదని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అద్భుతమైన నిబద్ధతతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంట నడిచి, ఈ ఎన్నికల్లో ప్రజామోదం కోసం కొట్లాడిన తీరు అద్భుతమని అన్నారు. గత ఐదు నెలలుగా సామాజిక మాధ్యమాల్లో పార్టీ కోసం పని చేసిన, ప్రతి ఒక్క సోషల్ మీడియా వారియర్‌కి కేటీఆర్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మ పార్టీ సోషల్ మీడియా వారియర్లు, కార్యకర్తలకు ఇతర పార్టీల మాదిరిగా ఏలాంటి చెల్లింపులు చేయకుండా పార్టీ మీద, తెలంగాణ మీద ప్రేమతో పనిచేశారని కొనియాడారు. కేవలం తెలంగాణ మీద ఉన్న ప్రేమ, కేసీఆర్‌పైన ఉన్న అచంచలమైన విశ్వాసంతో తమ పార్టీ కార్యకర్తలు ఈ ఎన్నికల్లో తమ వాణిని బలంగా వినిపించి, అద్భుతంగా కొట్లాడారని తెలిపారు. తమ పార్టీ శ్రేణులు చేసిన ఈ పోరాటం.. ఈ ఎన్నికల్లో గొప్ప ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు నిర్విరామంగా పనిచేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఎంతో శ్రమించిన కార్యకర్తల సేవలు వెలకట్టలేని వన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రత్యక్షంగా ప్రజలతో సంబంధం కలిగి ఉండి, అంకితభావంతో మీరు పడిన కష్టం, తపన నాతో పాటు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.

# తెలంగాణలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

మొదటిపేజీ తరువాయి..

పోలింగ్ నమోదైనట్టు తెలుస్తోంది. తుది పోలింగ్ శాతంపై మంగళవారం ఉదయానికి పూర్తి స్పష్టత వచ్చే అవకాశముందని భావిస్తున్నారు. పల్నాడు, అనంతపురం, కడప, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో ఎక్కువగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. తాడిపత్రిలో జిల్లా ఎస్పీపైనే వైకాపా శ్రేణులు దాడులకు పాల్పడ్డారు. గుంటూరు జిల్లా తెనాలిలో వైకాపా ఎమ్మెల్యే ఓటరుపై దాడి చేయడం కలకలం రేపింది. వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం మండలం కారుమంచిలోని పోలింగ్ బూత్ 136లో 200 ఓట్లు మిగిలి ఉండగానే.. అధికారులు పోలింగ్ నిలిపివేశారు. వీవీ ప్యాట్లు అయిపోయాయని, ఛార్జింగ్ లేదని అధికారులు చెప్పారు. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ చెదురుమదురు ఘటనల మినహా ప్రశాంతంగా ముగిసింది. మావోయిస్టు ప్రభావితప్రాంతాలైన ఐదు ఎంపీ నియోజకవర్గాల పరిధిలోని 13అసెంబ్లీ సెగ్మెంట్లు సిర్పూర్, ఆసిఫాబాద్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం, కొత్తగూడెం, అశ్వరావుపేటలో సాయంత్రం 4గంటలకు పోలింగ్ ముగిసింది. జగిత్యాల జిల్లాలో ఓటేస్తూ ఫొటో తీసుకున్న జయరాజ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఉదయం వాతవారణం కొంత ప్రశాంతంగా చల్లగా ఉండడంతో ఓటర్లు వెంటనే బయటకు వచ్చి ఓటేశారు. ప్రముఖులంతా ముందే వచ్చి ఓటేశారు. చింతమడకలో కెసిఆర్, రామ్‌నగర్‌లో దత్తాత్రేయ, జూబ్లీహిల్స్‌లో సినీ ప్రముఖులు, కొడంగల్‌లో సిఎం రేవంత్ రెడ్డి, ఆయా ప్రాంతాల్లో మంత్రులు, అభ్యర్థులు ఓటేశారు. ప్రజలు కూడా గతంతో పోలిస్తే కొంత ఆసక్తిగా ముందుకు వచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోంది. మంత్రులు తమ నియోజకవర్గాల్లో ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఖమ్మం జిల్లా మధిరలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో పొన్నం ప్రభాకర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటు అనేది సామాన్యుల స్వరమని.. పాలకులని ప్రశ్నించేందుకు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని నేతలు సూచించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే మతతత్వానికో, ప్రాంతీయతత్వానికో, కులతత్వానికో, ఇతరాత్ర ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై సీఈవో వికాస్ రాజ్‌కు కాంగ్రెస్ పార్టీ (ఫిర్యాదు చేసింది. ఓటు వేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోదీ పేరును ప్రస్తావించడంపై కాంగ్రెస్ అభ్యంతరం తెలిపింది. పోలింగ్ రోజు వ్యక్తుల పేర్లు ప్రస్తావించడం కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. కిషన్ రెడ్డిపై ఉల్లంఘన కేసు నమోదు చేయాలని ఈసీని కాంగ్రెస్ కోరింది. కాగా సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ పక్రియ ప్రశాంతంగా జరుగుతోంది. ఉదయం పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచే పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు భారీగా చేరుకుంటున్నారు. ఎండలు, వర్షం భయం కారణంగా.. త్వరగా ఓటేస్తే మంచిదని అభిప్రాయపడుతున్న జనాలు.. పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచే బారులు తీరారు. సినీ, రాజకీయ ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పరిధిలో మెగాస్టార్ చిరంజీవి, అల్లూ అర్జున్, ఎన్టీఆర్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు దంపతులు, ఇతర ప్రముఖులంతా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్టీఆర్, అల్లూ అర్జున్, చిరంజీవి దంపతులు, డైరెక్టర్ తేజ ఇతర ప్రముఖులు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాని చేరుకుని ఓటు వేశారు. ఇకపోతే ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట వరకు 50.18 శాతం, అవకాశం ఉందని అన్నారు. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు కూడా పోలింగ్ పక్రియ ముగిసింది. తెలంగాణలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన 13 అసెంబ్లీ నియోజక వర్గాల్లో సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసింది. సాయంత్రం 4 గంటలకు క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. మిగిలిన 106 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ కొనసాగింది. మహబూబాబాద్, పెద్దపల్లి, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని సమస్యాత్మకమైన 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై.. సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. సిర్పూర్, ఆసిఫాబాద్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, పినపాక, ఇల్లెందు, భద్రాచలం, కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో పోలింగ్ పక్రియ ముగిసింది. ఉదయం మొదలయిన పోలింగ్ సాయంత్రం తెలంగాణ వ్యాప్తంగా పోలింగ్ పక్రియ ఊపందుకుంది. అన్ని నియోజకవర్గాల పరిధిలో ఓటర్లు ఉత్సాహంతో ఓటు వేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో 69.81 శాతం, భువనగిరిలో 72.34 శాతం, చేవెళ్లలో 53.15 శాతం, హైదరాబాద్‌లో 39.17 శాతం, కరీంనగర్‌లో 67.67 శాతం, ఖమ్మంలో 70.76 శాతం, మహబూబాబాద్‌లో 68.60 శాతం, మహబూబ్‌నగర్‌లో 68.40 శాతం, మల్కాజ్‌గిరిలో 46.27 శాతం, మెదక్‌లో 71.33 శాతం, నాగర్‌కర్నూల్‌లో 66.53 శాతం, నల్లగొండలో 70.36 శాతం, నిజామాబాద్‌లో 67.96 శాతం, పెద్దపల్లిలో 63.86 శాతం, సికింద్రాబాద్‌లో 42.48 శాతం, వరంగల్‌లో 64.08 శాతం, జహీరాబాద్‌లో 71.91 శాతం పోలింగ్ నమోదైంది. కంటోన్మెంట్ లో 47.88 శాతం - హైదరాబాద్ లో 39 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానంలో సాయంత్రం 5 గంటల వరకూ 47.88 శాతం నమోదైంది. హైదరాబాద్ లో 39 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సాయంత్రం 5 గంటల వరకూ 53.15 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపింది. కామారెడ్డి జిల్లా దోమకొండ ముత్యంపేటలో బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగారు. రోడ్డుపై నిలబడ్డ తమపై ఎస్సై దాడి చేశారని.. నిరసిస్తూ పోలింగ్ బూత్ వద్ద ఇరు పార్టీల కార్యకర్తలు ఆందోళన చేశారు. ఎస్సైపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగిత్యాల జిల్లాలో ఓ ఓటరు అత్యుత్సాహం ప్రదర్శించాడు. ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తిలో జయరాజ్ అనే వ్యక్తి ఓటు వేస్తూ సెల్ఫీ తీశారు. ఎన్నికల అధికారి ఫిర్యాదు మేరకు సదరు ఓటరుపై కేసు నమోదు చేశారు. కామారెడ్డి జిల్లా పిప్రియాల్ తండాలో సాయంత్రం 3 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచి తండా వాసులు పోలింగ్ బహిష్కరించగా.. అధికారులు నచ్చచెప్పడంతో ఓటు వేసేందుకు సాయంత్రం వచ్చారు. కాగా, సమస్యలు పరిష్కరించలేదని గిరిజనులు ఓటింగ్ బహిష్కరించారు. హైదరాబాద్ పాతబస్తీ మీర్ చౌక్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఒకే రూట్ లో మాధవీలత, ఒవైసీ పోలింగ్ కేంద్రాలు పరిశీలించాన్నారు. రెండు వాహనాలు ఒకే రూట్ లో రావడంతో గందరగోళం నెలకొంది. మాధవీలతను పాతబస్తీ వాసులు అడ్డుకున్నారు. ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు యువకులను అక్కడి నుంచి పంపించేశారు. అయితే, పోలీసుల తీరుపై మాధవీలత ఆగ్రహం వ్యక్తం చేశారు. పాతబస్తీలో ఎన్నికల సిబ్బంది, కొందరు స్థానిక నేతలు ఇంటింటికీ తిరుగుతూ తలుపులు కొట్టి మరీ ఓటర్లను పిలిచారు. అంతా ఓటు వేసేందుకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ జిల్లా నెల్లికుదురు మండలం హేమ్లతాండా పోలింగ్



నాగర్‌కర్నూల్ పరిధిలో 45.88 శాతం, జహీరాబాద్ పరిధిలో 50.71 శాతం, భువనగిరిలో 46.49, చేవెళ్లలో 34.56 శాతం, హైదరాబాద్‌లో 19.37 శాతం, కరీంనగర్‌లో 45.11 శాతం, ఖమ్మంలో 50.63 శాతం, మహబూబాబాద్‌లో 48.51, మహబూబ్‌నగర్‌లో 45.84 శాతం, మెదక్‌లో 46.72 శాతం, మల్కాజ్‌గిరి పరిధిలో 27.69 శాతం, నల్లగొండలో 48.48 శాతం, నిజామాబాద్‌లో 45.67 శాతం, పెద్దపల్లిలో 44.87 శాతం, సికింద్రాబాద్‌లో 24.91, వరంగల్ పరిధిలో 41.62 శాతం పోలింగ్ నమోదైంది.

హైదరాబాద్‌లో 20 శాతం పోలింగ్ నమోదైనట్లు సీఈవో వికాస్ రాజ్ ఉదయం 9గంటల ప్రాంతంలో తెలిపారు. ఓటర్ స్లిప్పులు పరిశీలించడం కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందని చెప్పారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలతపై కేసు నమోదు చేశామని.. సీఎం రేవంత్ పై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలతపై జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో మహిళల బురఖా తొలిగించి పరిశీలించడంపై అభ్యంతరం తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. జనగామలో పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత నెలకొంది. యువజన కాంగ్రెస్ నేత ప్రశాంత్ రెడ్డి పోలింగ్ సరళి చూసేందుకు రాగా.. బీఆర్ఎస్ ఏజెంట్ అభ్యంతరం తెలిపారు.

ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఎమ్మెల్యే పల్లా రజాఏశ్వర రెడ్డి అక్కడికి చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరువర్గాలను పోలీసులు చెదరగొట్టారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుటుంబంతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని రామ్ నగర్ లో ఉన్న జీవి హైస్కూల్ పోలింగ్ బూత్ నెంబర్ 234 లో తమ ఓటు వేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇక్కడకు వచ్చి ఓటు వేయడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా ముఖ్యమని, ఓటుతో మార్పు తేవచ్చని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూర్చాలని కోరారు.

అయితే ఉదయం నుంచే మందకొడిగా పోలింగ్ ప్రారంభం అయ్యింది. నగరంలో అయితే ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపలేదు. 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు 61.16 శాతం పోలింగ్ నమోదైంది. 65 శాతం దాకా పోలింగ్ నమోదయ్యే బూత్ 160లో బాలకృష్ణ అనే ఓటర్ ఓటు వేసే దృశ్యాలను మొబైల్ లో వీడియో తీశాడు. తన తండ్రి గ్రామ పంచాయతీ సిబ్బంది కావడంతో ఫోన్ తో పోలింగ్ బూత్ లోకి అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో ఓటు వేసిన వీడియోను సదరు ఓటరు సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఈ క్రమంలో ఎన్నికల సిబ్బంది అభ్యంతరం తెలిపారు. సిద్దిపేట జిల్లా చింతమడకలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆయన సతీమణి శోభతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయన వెంట మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ నేతలు ఉన్నారు. అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పోలింగ్ బాగా జరుగుతోందన్నారు. 65 శాతానికి మించి పోలింగ్ జరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎన్నికల తర్వాత దేశంలో ప్రాంతీయ పార్టీలదే కీలక పాత్ర అవుతుందని పేర్కొన్నారు. కేసీఆర్ రాకతో చింతమడకలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులకు అభివాదం చేస్తూ తిరుగుపయనం అయ్యారు. :ప్రజాస్వామ్య దేశానికి దశ దిశ చూపేది ఓటు మాత్రమేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన సిద్దిపేట పట్టణంలోని భారత్ నగర్ అంబిటాస్ పాఠశాలలో 114పోలింగ్ భూత్‌లో ఓటు హక్కు వినియోగించు కున్నారు. నేను కుటుంబ సభ్యులతో కలిసి భారత్ నగర్ లో ఓటు హక్కును వినియోగించుకున్నా. రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా ప్రజలు పోలింగ్‌లో పాల్గొంటున్నారు. గతం కంటే పట్టణాలలో పోలింగ్ పెరుగుతోంది. ప్రశ్నించే గొంతుక ఉండాలని ప్రజలు ఆలోచిస్తున్నారు. మేధావులు,విద్యావంతులు పోలింగ్‌లో పాల్గొనాలి. ప్రజాస్వామ్యం బలపడాలంటే అందరూ ఓటు వేయాలి. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామిక దేశం మనది. ప్రజలు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకువాలి' అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇకపోతే మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాటమిరెడ్డి సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో ఓటేశారు. మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందర్ రావు దుబ్బాకలో ఓటేశారు. సంగారెడ్డి జిల్లా అందోల్ - జోగిపేట పట్టణంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కుమార్తె త్రిషతో కలిసి 196వ పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణలో అత్యధిక పార్లమెంట్ సీట్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతోంది. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారు. 12 - 14 పార్లమెంటు స్థానాలను కాంగ్రెస్ గెలుస్తుంది. ప్రధాన పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉంటుంది. బీఆర్ఎస్ పాత్రేమి లేదు' అని రాజనర్సింహా పేర్కొన్నారు.

## ప్రధాని మోడీ మతపర ప్రసంగాలు

మొదటిపేజీ తరువాయి..

నియమావళిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉల్లంఘించారని, ఆయనపై చర్యలకు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. పిటిషన్‌లో ఎలాంటి మెరిట్ లేదని, విచారణకు అర్హమైనది కాదని జస్టిస్ సచిన్ దత్తా తీర్పునిచ్చారు.

పిటిషనర్లు చేసిన ఫిర్యాదును చట్టానికి అనుగుణంగా స్వతంత్రంగా అంచనా వేసి



చర్య తీసుకునే అధికారం ఎన్నికల కమిషన్‌కు అందని కోర్టు స్పష్టం చేసింది. పిటిషన్‌లో ఎలాంటి మెరిట్ లేదనందున తోసిపుచ్చు తున్నట్టు పేర్కొంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు పాల్పడినట్టు ముందుగానే పిటిషనర్ ఒక నిర్ణయానికి రావడం పూర్తిగా అనుచితమని కూడా కోర్టు తెలిపింది. ప్రధాన మంత్రి, ఇతర బీజేపీ నేతల విద్వేష ప్రసంగాలపై ఈసీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పిటిషనర్లు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని బన్స్వారాలో ఈనెల 21న ప్రధానమంత్రి చేసిన ప్రసంగాన్ని వారు ప్రస్తావించారు. షహీన్ అబ్దుల్లా, అమితబ్ పాండే, దేబ్ ముఖర్జీ అనే ముగ్గురు హైకోర్టులో ఈ పిటిషన్ వేశారు. విద్వేష ప్రసంగాలు చేసిన రాజకీయ నేతలపై ఎఫ్ఐఆర్ నమోదుతో సహా తక్షణ చర్యలు తీసుకునేలా ఈసీఐని ఆదేశించాలని కోర్టును వారు కోరారు.

## ఎన్డీయే కూటమి 190 స్థానాలకే పరిమితం

మొదటిపేజీ తరువాయి..

సీఎం మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఇండియా కూటమి బీజేపీని నిలువరించేలా తాము బెంగాల్ నుంచే కూటమికి సాయం చేస్తామని చెప్పారు.



తనకు అందిన సమాచారం ప్రకారం ఎన్డీయే కేవలం 190 నుంచి 195 స్థానాలకే పరిమితమవుతుందని, విపక్ష ఇండియా కూటమి 315 స్థానాల్లో గెలుపొందుతుందని అన్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లా బన్గావ్‌లో దీదీ లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మోదీ సర్కార్‌కు భంగపాటు తప్పదని ఆమె పేర్కొన్నారు. విపక్ష ఇండియా కూటమి కేంద్రంలో అధికార పగ్గాలు చేపడుతుందని దీదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇడి వెంటాడే వారిని ఎన్నుకోవద్దు

మొదటిపేజీ తరువాయి..

ఎన్నుకోవాలని అన్నా హాజరే చెప్పారు. ఎవరి ఇమేజ్ పూర్తిగా క్లీన్‌గా ఉంటుందో అలాంటి అభ్యర్థులనే ఎంపిక చేయాలని సీనియర్ సామాజిక కార్యకర్త అన్నా హజారే అన్నారు. అంతేకాకుండా.. ఈడీ వెంటపడుతున్న



వారిని కాకుండా.. సరైన అభ్యర్థులను ఎన్నుకోవాలని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండని ఆయన సూచించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై విమర్శలతో తీవ్రంగా విరుచుకుపడ్డ అన్నా హజారే.. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరవింద్ కేజ్రీవాల్ పేరు పెట్టడాన్ని తాను తీవ్రంగా విమర్శిస్తున్నానని తెలిపారు. ఎందుకంటే అతను ఈ అవినీతికి పాల్పడ్డాడని.. అలాంటి వారిని మళ్లీ ఎన్నుకోవద్దని అన్నా హాజరే పేర్కొన్నారు. 2011లో లోక్‌పాల్ బిల్లు కోసం అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ కీలక పాత్ర పోషించడం గమనార్హం. అయితే, తర్వాత కేజ్రీవాల్ వేరే దారి పట్టి సొంత రాజకీయ పార్టీని స్థాపించారు. ఆ తర్వాత ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి అరవింద్ కేజ్రీవాల్ తన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటి నుంచి అన్నా హజారే, సీఎం అరవింద్ కేజ్రీవాల్ దారులు వేరయ్యాయి. కాగా.. మద్యం కుంభకోణంపై అన్నా హజారే ఇప్పటికే కేజ్రీవాల్‌పై దాడి చేస్తూనే ఉన్నారు.

**CHANGE OF NAME**

I JIVVAJI VEERANJANEYULU (Old name) S/O Ramaiah H.No. 5-5-189/46/A Sambani Nagar khammam(urban) khammamm district, Telangana pin 507001. I have changed my name as **JAVVAJI VEERANJANEYULU** (New Name) for all purpose.

## మాట తప్పిన ఎమ్మెల్యే

ఎన్నికల బహిష్కరించిన బోరిగాం గ్రామస్తులు

ప్రజా జ్యోతి

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని బోరిగం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికలు బహిష్కరించిన గ్రామస్తులు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు గెలిచిన 15 రోజుల వ్యవధిలోనే మీ ఊరికి రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చి మా ఓట్లతో గెలిచి ఈరోజు వరకు మా ఊరి






ముఖం కూడా చూడలేదని గ్రామస్తులు తెలిపారు కాగజ్ నగర్ మండలంలోని బోరిగాంకు వెళ్ళుటకు రహదారి సరిగ్గా లేనందున ఒడ్లు వంకలు కలిగి ఉన్న రహదారికి రోడ్డు వేస్తానని హామీ ఇచ్చిన పాల్వాయి హరీష్ కు ఎన్నికల వేళ నిరసన సెగ తగిలింది

కగజ్ నగర్ మండలంలోని బోరిగాం గ్రామం సుమారుగా 16 కిలోమీటర్లు ఉంటుంది బూతు నంబర్ 49 లో 73 ఓట్లు ఉన్నాయి. ఈ విషయం తెలుసుకున్న సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రావి శ్రీనివాస్ బోరిగం గ్రామం కు వెళ్లి ప్రజలతో మాట్లాడి మోసపూరిత హామీలు ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిచి కనీసం వీళ్ళు రాకపోకల కోసం రోడ్డు కొరకు విజ్ఞప్తి చేయగా అది కూడా పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే హరీష్ బాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్కతో ఫోన్లో గ్రామస్తులకు మాట్లాడించి ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే బోరిగాంకు రోడ్డు వేసే బాధ్యత కల్పిస్తామని హామీ ఇవ్వడంతో బోరిగాం గ్రామ ప్రజలు ఓటు వేయడానికి ముందుకు కదిలారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే దంపతులు



నేరడిగొండ మే 13 (ప్రజా జ్యోతి ): బిఆర్ఎస్ బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ తన ఓటు హక్కును రాజురలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో సతీమణి హరిప్రియ, తో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, ఓటు వేసిన చూపుడు వేలు సిరా చుక్కను చూయిస్తూ,ఓటర్లతో మాట్లాడు తూ "ఓటు మీ భవిష్యత్తును మారు స్తుందని భావితరాలకు భరోసాని స్తుందని " ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఓటు హక్కువినియోగించున్న రిమ్స్ డైరెక్టర్

నేరడిగొండ మే 13 (ప్రజా జ్యోతి ): మండలంలోని బుగ్గారం లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో జిల్లా రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జై సింగ్



దంపతులు, తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, ఓటు వేసిన చూపుడు వేలు సిరా చుక్కను చూయిస్తూ, ప్రజాస్వామ్యంలో ఓటుకున్న ప్రాముఖ్యతను భవిష్యత్ భావితరాలకు భరోసానిస్తుందని ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు

నిర్మల్ మే 13 ( ప్రజా జ్యోతి )

సోమవారం రోజు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా



నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఉదయం తన స్వగ్రామం మామడ మండలం దిమ్మదుర్తి గ్రామం లో ఓటు హక్కుని వినియోగించుకున్నారు.

## నిర్మల్ జిల్లాలోని పలు మండలాలలో పోలింగ్ కేంద్రాలను, ఓటింగ్ సరళిని పరిశీలించిన అల్లూరి మల్లారెడ్డి

నిర్మల్ మే 13 ( ప్రజా జ్యోతి )

నిర్మల్ జిల్లా సోన్ మండలములో మాదాపూర్,శాకేర,కడ్థాల్,సిద్ధల్ కుంట,జాఫ్రాపూర్,నిర్మల్ మండలములోని చిట్యాల్, ముజ్గి,తాంశ, కౌట్ల( కె),



దిలావార్పూర్ మండలములోని సాంగ్వి, కంజర్, బన్సపెల్లి, సిర్గాపూర్,లోలం, దిలావర్పూర్ ,గుందంపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కలుస్తూ ఓటింగ్ సరళిని పరిశీలిస్తూ మార్గమధ్యంలోనే భోజనం చేసి ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లూరి మల్లా రెడ్డి ,నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంబరి గంగాధర్ లు.

# ఆదిలాబాద్‌లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

### చెదురు ముదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్

### ఎప్పటికప్పుడు పోలింగ్ సరళి ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, పరిశీలకులు

### పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు .. ఆరు గ్రామాల్లో ఓటింగ్ బహి ష్కరణ

### పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు

ఆదిలాబాద్ బ్యూరో మే 13, (ప్రజా జ్యోతి)

అదిలాబాద్ పార్లమెంట్ స్థానా నికి సోమవారం జరిగిన ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. సోమ వారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరిగింది. ఉద యం 7 గంటల నుంచి 9 గంట ల వరకు పోలింగ్ కొంతమేర మందకోడిగా సాగినప్పటికీ తొమ్మిది గంటల నుంచి 12 గం టల వరకు మరింత పుంజు కుంది. ఆ తర్వాత పోలింగ్ మళ్లీ మందకోడిగా సాగింది.



ఎట్టకేలకు ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. పలుచోట్ల ఈవీఎంలు మొరాయించినప్పటికీ అధికా రులు వెనువెంటనే వాటిని టెక్ని కల్ వారితో సరి చేశారు. కొన్ని చోట్ల కొత్త ఈవీఎంలను కూడా అమర్చారు. అక్కడక్కడ చెదు రు ముదురు సంఘటనలు చో టు చేసుకున్నాయి. జైనురు మండలంలో కొందరు యువకు లు ఒకరిపై దాడి చేయడం వల్ల కొద్దిసేపు ఉతిరిక్త వాతావరణం నెలకొంది. మరికొందరు ప్రత్యర్థు లు మరో వర్గంగా ఏర్పడి ప్రతి దాడికి పాల్పడ్డారు.

వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని చెక్క దిద్దారు. ఆది లాబాద్ జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ఉన్న పోలింగ్ కేం ద్రం వద్ద కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు బిజెపి నాయకులు మధ్య కొద్దిసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. కొందరుబిజెపి నా యకులు కాషాయపు ఖండువాలు ధరించి పోలింగ్ బూత్ లోకి రావడం వల్ల అక్క డ ఉన్న కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి సతీమణి మౌనా రెడ్డి ఆధ్వర్యంలో పలువురు మ హిళా నాయకులు అభ్యంతరం వ్యక్తం చేసి బిజెపి నాయకు ల తో వాగ్వాదానికి దిగారు.

అదే సమయంలో ఎమ్మెల్యే పాయల శంకర్ సైతం కాషాయ కండువా వేసుకుని అదే పోలింగ్ బూత్ కు వచ్చారు. దీంతో ఆ మహిళ నాయకులు పోలీసులకు వెంట నే ఫిర్యాదు చేశారు. ఆ కండు వాలు తీసివేసి హాల్లోకి రావాల ని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు మెప్పించి ఇరువర్గా లను శాంతింప జేసి వారిని అక్కడి నుంచి పంపించేశారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది. తలమడుగు మండలంలో ఓ పోలింగ్ కేంద్రం వద్ద విధులలో ఉన్న పంచాయతీ కార్యదర్శి డిఆర్ఎస్ పార్టీ నాయకుని ఇంట్లోకి వెళ్లి భోజనం చేయడం తో డిఎస్పి నాయకులు అభ్యం తరం వ్యక్తం చేసి ఆందోళనకు దిగారు. ఆ పంచాయతీ కార్య దర్శి పి వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించ డంలో పాలకులు విఫలమవు తున్నారని, తమ సమస్యలు పరిష్కరించే వరకు తమ గ్రా మాలలో ఎలాంటి ఓటింగ్ వ ద్దంటూ ఆదిలాబాద్ పార్ల మెం టు పరిధిలోని దాదాపు 6 గ్రా మాలలో స్థానికులు ఓటును బహిష్కరించారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఎమ్మెల్యే అ భ్యర్థులు తమ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఎలాం టి రోడ్డు సౌకర్యం కల్పించలేద ని, తమకు రోడ్డు సౌకర్యంతో పాటు హామీ ఇచ్చిన ఇతర స మస్యలు పరిష్కరించే వరకు తాము ఓటింగ్ లో పాల్గొన మంటూ ఎన్నికలు బహిష్కరిం చి నిరసనకు దిగారు. అధికారు లు ఎంత మెప్పించినప్పటికీ వారు వినకుండా భీష్మించుకుని కూర్చున్నారు. కాగజ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని బోరిగామా గ్రామస్తులు ఓటింగ్ ను బహిష్కరించడంతో వెంటనే స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకు డు ఒకరు అక్కడికి చేరుకొని సమస్యలు తెలుసుకుని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క



దృష్టికి తీసుకుపోగా ఫోన్ ద్వారా ఆమె వారికి వెంటనే హామీ ఇవ్వడం తో తిరిగి వారు ఓటింగ్ లో పా ల్గొన్నారు. అదే ఆదిలాబాద్ అ సెంబ్లీ నియోజకవర్గంలోని మా న్యాపూర్, ఇచ్చోడ మండలం లోని బాబ్జిపేట్, బజార్ హత్నూర్ మండలంలోని దేగామ, కాడెం మండలంలోని అల్లంపల్లి, బాబా నాయక్ తాండ తదితర గ్రామాలలో తమ సమస్యలు పరిష్కరించే వరకు ఓటింగ్ లో పాల్గొనేదే లేదని బహిష్కరించి నిరసనకు దిగారు. అధికారులు వారితో చర్చలు జరిపినప్పటికీ వారు ససేమిరా అన్నారు. తమ సమ స్యలు పరిష్కరించే వరకు ఓటింగ్ లో పాల్గొనేదే లేదని తేల్చి చెప్పారు. ఎట్టకేలకు పో లింగ్ ప్రశాంతంగానే జరిగింది. ఈ పోలింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ గౌస్ అలాం ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పా టు చేశారు. సమస్యాత్మక ప్రాం తాలలో మరింత భద్రత ఏర్పా ట్లు పటిష్టం చేశారు. వెను వెం టనే ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని కంట్రోల్ రూమ్ నుండి ఆ దిలాబాద్ పార్లమెంట్ నియో జకవర్గం పరిధిలో ఓటింగ్ సర ళిని, పోలింగ్ కేంద్రాల వద్ద పరి స్థితిని జిల్లా రిటర్నింగ్ అధికారి కలెక్టర్ రాజర్షి షా, సాధారణ పరిశీలకులు రాజేంద్ర విజయ్ వెను వెంటనే పరిశీలించారు. జిల్లా కలెక్టర్ రాజార్షిషా, జిల్లా ఎస్పీ గౌస్ అలం తమ ఓటు హక్కును జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో వినియోగించు కు న్నారు. ఇదిలా ఉండగా ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ తన స్వగ్రామమైన జైనథ్ మం డలంలోని దీపాయిగూడలో ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ ఉ ట్నూరు మండలంలోని ఘన్పూర్ గ్రా మ పంచాయతీలో తన ఓటు హక్కును వినియోగించుకున్నా రు. నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మ హేశ్వర్ రెడ్డి నిర్మల్ లో, ముదో ల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ బైంసాలో, బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ నేరడిగొండ మండ లంలోని రాజుర గ్రామంలో, ఆ సిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి ఆసిఫాబాద్ లో సిర్పూర్ టి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బా బు కాగజ్ నగర్ లో తమ కు టుంబ సభ్యుల సమేతంగా ఓ టు హక్కును వినియోగించుకు న్నారు.

## దేశ గతిని మార్చేది ... వ్యవస్థలో మార్పునకు నాంది పలికేది ఓటే

### -టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి, మే 13 (ప్రజా జ్యోతి) :

పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి డివిజన్ లో గీతాంజలి మోడల్ స్కూల్ బూత్ నెంబర్ 340 లో కుటుంబసమేతంగా ఓటు హక్కును టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఇందుమతి శ్రీరంగం, కుమారులు శ్రీరంగం సుధన్వ, శ్రీరంగం సుమేద్ వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఓటు ప్రతి ఒక్కరి బాధ్యత, అది ప్రతి పౌరుడి ఆయుధం, దేశ రాజకీయాలను, వ్యవస్థల ప్రక్షాళనకు ఉన్న ఒకే ఒక్క ఆయుధం ఓటు అని, ప్రజా స్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, 5 ఏళ్లకోసారి దేశ పార్లమెంటుకు ఎన్నికలు జరుపుకొని ప్రజలచేత ప్రజా ప్రతినిధులను ఎన్నుకొని మెరుగైన ప్రజాపాలనకు బాటలు వేస్తూ పౌరుల బంగారు భవితను ఓటే నిర్దేశిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని, ఓటు హక్కు అనే పదునైన ఆయుధమే దీనికి నిదర్శమని అన్నారు. సార్వత్రిక వయోజన ఓటు హక్కును భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయుడికి కల్పించబడింది అని అన్నారు. కుల,జాతి,మత,లింగ,బాషా వంటి భేదం లేకుండా కల్పించిన ఒక సార్వత్రిక సమానత్వ హక్కు ఇది అని, "ఒక ఓటు ఒక



విలువ" అనే సూత్రాన్ని అనుసరించి సామాన్యులకే ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అవకాశం కల్పించిందన్నారు.

## మొరాయించిన ఈవీఎంలు కష్టాలలో యెన్కెపల్లి ఓటర్లు

### రెండు బూతులు ఉండగా ఆలస్యంగా జరిగిన ఎలక్షన్స్ ఇంకా ఒక్క బూతు పెంచాలి

### ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కుటుంబం

### మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి

మొయినాబాద్ మే 13 (ప్రజా జ్యోతి)

లోక్ సభ ఎన్నికల్లో ఆయా గ్రామాలలో ప్రశాంతంగా ముగిస్తాయి. మొయినాబాద్ మండల కేంద్రంలోని యెన్కెపల్లి గ్రామంలో రెండు పోలింగ్ బూతులు ఉండగా ఆలస్యంగా ముగిసిన ఎలక్షన్స్ ఈవీఎంలు పరికరాలు పనిచేయకపోవడంతో సాయంత్రం 6 ముగియవలసిన ఎలక్షన్స్ రాత్రివేళ వరకు ఇందుకు కారణం ఈవీఎం పరికరాలు పనిచేయకపోవడం. 2431 ఓటర్లు ఉండగా రెండు బూతులు ఉ ఒడడంతో ఆలస్యంగా జరిగాయి. ప్రజలు 3 బూతులు ఉంటే ఇంత ఆలస్యం కాదు కదా అని ప్రజలు బాధ వ్యక్తం చేశారు. గ్రామంలో 2431 ఓటర్లు ఉండగా 1740 ఓటర్లు ఓటు నమోదు చేసుకున్నారు. చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి తన కుటుంబంతో కలిసి యెన్కెపల్లి గ్రామంలో ఓటు నమోదు చేసుకున్నారు. మధ్యాహ్న సమయంలో ఈవీఎం మొరాయించగా స్థానిక సీఐ పవన్ కుమార్ రెడ్డి అక్కడే ఉండి అధికారులతో మాట్లాడి దగ్గరుండి పోలింగ్ పర్యవేక్షించారు. సీఐ పవన్ కుమార్ రెడ్డి సార్ గారికి యెన్కెపల్లి ఓటర్లు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఒకటే లెక్క.. 14 పక్కా

### ప్రముఖ టాలీవుడ్ సినీ నిర్మాత బండ్ల గణేష్

### షాద్ నగర్ లో కుటుంబ సభ్యులతో ఓటు వేసిన బండ్ల గణేష్

షాద్ నగర్, మే 13(ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్రంలో ఒకటే లెక్క 14 పక్క అన్నట్టు తమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించబోతుందని ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ స్పష్టం చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో రైతు కాలనీలో గల బూత్ నంబర్248 లో నిర్మాత బండ్ల గణేష్ ఆయన సతీమణి తదితర కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో కాసేపు మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత అంతా కొత్త పరిస్థితులు ఏర్పడ్డాయని ఒకటే లెక్క 14 పక్క అన్న రేవంత్ రెడ్డి నినాదం రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లలో కొనసాగుతుందని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో 14 సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోబోతుందని ఆయన మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. దేశంలో మంచి రోజులు వచ్చాయని ఆయన అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో కీలక ప్రభుత్వం ఏర్పడబోతుందని ఆయన తన అభిప్రాయం చెప్పారు. ఈ సందర్భంగా స్థానిక మైనార్టీ నేత పిసిసి సభ్యులు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, దుబాయ్ నుండి వచ్చిన మహమ్మద్ రఫీయిద్దీన్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.




## పోలింగ్ బూతులను పరిశీలించిన జెడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి

నిర్మల్ మే 13 ( ప్రజా జ్యోతి )

సోమవారం రోజున సారంగాపూర్ మండలంలోని మలక్ చించోలి, కంకేట, తాంద్ర, గ్రామాల పోలింగ్ బూతులను పరిశీలించిన జెడ్పీటీసీల



ఫోరం జిల్లా అధ్యక్షులు సారంగాపూర్ జడ్పిటిసి పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ రాజేశ్వర్ లు, కలిసి పరిశీలించారు వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు ఉట్ల రాజేశ్వర్ , రేగుంట గంగాధర్ పర్యటించిన గ్రామాలలో అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సారంగాపూర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఉపసర్పంచులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న టీఎస్ ఏ వై ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి దంపతులు.

నిర్మల్ మే 13 ( ప్రజా జ్యోతి )

సోమవారం రోజు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల



సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి దంపతులు ఉదయం తన స్వగ్రామం సారంగాపూర్ మండలం కంకట గ్రామంలో ఓటు హక్కుని వినియోగించుకున్నారు.

## సాఫీగా జరిగిన పోలింగ్

నేరడిగొండ మే 13 (ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ మండల వ్యాప్తంగా ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం



6 గంటల వరకు యువకుల నుండి వృద్ధుల వరకు తమ తమ ఓటును పోలింగ్ బూతులలో క్యూ లైన్ లో నిలబడి ఓటును వేశారు, నూతన ఓటర్లు తమ ఓటు హక్కును సంతోషంగా మొదటిసారి వినియోగించుకున్నారు, మండల వ్యాప్తంగా ప్రతి పోలింగ్ బూతులో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా పోలింగ్ సిబ్బంది అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగింది, ఎండ తాకిడికి సామియానాలు, త్రాగునీటి వసతి, మెడికల్ కిట్స్,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఏర్పాటు చేయడం జరిగింది, మండల వ్యాప్తంగా అధికంగా పోలింగ్ నమోదయిందని ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

## బాసర లో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ సర్పంచ్ లక్ష్మణరావు

బాసర మే 13 ( ప్రజా జ్యోతి ):

బాసర మండల కేంద్రంలో లోక్ సభ ఎన్నికలలో భాగంగా బాసర ఉర్దూ



స్కూల్ లో బూత్ నెంబర్ 260 లో బాసర మాజీ సర్పంచ్ లక్ష్మణరావు కుటుంబ సమేతంగా ఓటు వేశారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న సింగరేణి చైర్మన్, అండ్ సీఎండ

రాజాపూర్ మే 13(ప్రజాజ్యోతి):



బాలానగర్ మండలం తిరుమలగిరి గ్రామ నివాసి, సింగరేణి సిఎండి అండ్ చైర్మన్ బలరాం నాయక్ పార్లమెంటు ఎన్నికల పోలింగ్ లో భాగంగా సోమవారం తన సొంత గ్రామమైన తిరుమలగిరి పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వేసేందుకు ముందుకు రావాలని ముఖ్యంగా నేటి యువత ఓటుపై మక్కువ పెంచుకోవాలని.. నూతనంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సింగరేణి సిఎండి బలరాం నాయక్ పిలుపునిచ్చారు

## ఎదిరలో స్వచ్ఛంద ఎన్నికల బహిష్కరణ

అమర్ రాజా బ్యాటరి కంపెనీ కి వ్యతిరేకంగా పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించిన 3299 మంది ఎదిర ఓటర్లు

మహబూబ్ నగర్ మే 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ) కాలుష్యాన్ని వెదజల్లే అమర్ రాజా బ్యాటరి కంపెనీ కి వ్యతిరేకంగా గత 59 రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న ప్రభుత్వం, స్థానిక అధికారులు ఏమాత్రం పట్టించుకోక పోవడంతో నిరశన తెలుపుతూ సోమ వారం దేశవ్యాప్తంగా జరుగుతున్న నాలుగవ విడత పార్లమెంట్ ఎన్నికలను 3299 మంది ఎదిర ఓటర్లు భాహిష్కరించారు.
మాహబూబ్ నగర్ మున్సిపాలిటీ, నాల్గవ వార్డు ఎదిర లో ఎన్నికలను స్వచ్ఛందంగా వార్డు ప్రజలందరూ ఒక్క తాటిపైకి వచ్చి తమ ఓటు



హక్కును వినియోగించుకాకుండా పార్లమెంట్ ఎన్నికలను భహిష్కరించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ మాకు రాజ్యాంగంపై గౌరవం ఉందని ఓటు విలువ మాకు తెలుసని కానీ మా భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో, గత 59 రోజులుగా అమర రాజా బ్యాటరీ పరిశ్రమకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ, వారం రోజుల క్రితం పార్లమెంట్ ఎన్నికలు స్వచ్ఛందంగా బహిష్కరిస్తున్నామని మీడియా ముఖంగా చెప్పినప్పటికీ జిల్లా కలెక్టర్ రవి నాయక్ కాని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు గాని మాకు మద్దతు తెలుపకపోవడం, మాకు ఎలాంటి హామీ ఇవ్వకపోవడం బాధాకరమని అందుకే స్వచ్ఛందంగా 3299 మంది ఓటర్లము ఎన్నికలను బహిష్కరిస్తున్నామని తెలియజేశారు. మధ్యాహ్నం 2:30 గంటల వరకు ఒక్క ఓటు నమోదు కాలేదు.

## పేరు ఊరికే రాదు... ఎన్నో సంవత్సరాల కష్ట ఫలమే

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) మే 13 : గద్వాల చేనేత జరీ చీరలు అనగానే మగువలు ఎంతో మక్కువ చూపుతారు. అలాంటి చీరల ప్రత్యేకతను తెలుపుతూ లోక్ సభ ఎన్నికల పోలింగ్ లోను జోగులాంబ గద్వాల జిల్లాలో విధులు నిర్వర్తించే పలువురు మహిళా సిబ్బంది



గద్వాల చీరలు ధరించి వాటి ప్రత్యేకతను చాటారు.స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సంతోష్ 8 మంది మహిళలకు ప్రత్యేకంగా నేయించిన గద్వాల చీరలు అందజేయగా సోమవారం వారు వాటిని ధరించి ఎన్నికల విధులు నిర్వహించారు.గద్వాల పురపరిధిలోని జమ్మిచేడు గ్రామంలో ఉన్న మహిళా పోలింగ్ కేంద్రంలో,అలంపూర్ లోని మహిళా పోలింగ్ కేంద్రంలో నలుగురు చొప్పున ఎన్నికల సిబ్బంది గద్వాల చేనేత జరీ చీరలు ధరించి విధులు నిర్వర్తించారు.ఈ చీరల కొంగుపై హెచ్ ఓ పి ఎలక్షన్స్ 2024,జోగులాంబ గద్వాల జిల్లా అని ఆంగ్ల భాషలో అక్షరాలు ముద్రించడం విశేషం.ఈ రెండు పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు వచ్చిన మహిళా ఓటర్లను చేనేత చీరలు ధరించిన ఎన్నికల సిబ్బంది ఆకట్టుకున్నారు.

## కుటుంబ సభ్యుల తో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ మంత్రి

మహబూబ్ నగర్ మే 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మాలయ స్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్



కేంద్రంలో సోమ వారం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

మహబూబ్ నగర్ మే 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సోమ వారం సతీసమేతంగా



పద్మావతి కాలని లో గల పోలింగ్ స్టేషన్ నెంబర్ 103, ప్రతిభ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ కేంద్రానికి వెళ్ళి పార్లమెంటు ఎన్నికల్లో తన ఓటు హక్కు ను వినియోగించుకోన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కు వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

## అనారోగ్యంతో వనపర్తి పట్టణ కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ మృతి

- అంతిమ యాత్రలో పాడే మోసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి
- కన్నీటి వీడ్కోలు తెలిపిన పలు పార్టీల అధి నాయకులు, అభిమానులు

వనపర్తి టౌన్, మే 13 (ప్రజా జ్యోతి): వనపర్తి పట్టణం 31వ వార్డు కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ అనారోగ్యం తో కొంత కాలం నుంచిహౌచికిత్స పొందుతున్నారు. రాధాకృష్ణ కు మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే నిరంతర కృషి



చేశారు. కానీ,హౌఅంతిమంగా అతనని మృత్యువు కబలించింది. ఈ మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డిహౌన్ని పనులను పక్కన పెట్టి మృతుడు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను, బంధువు లను ఓదార్చారు. అన్నీటికి తాను అండగా ఉంటానని బరోసా ఇచ్చారు.హౌనమ్ముకున్న వారికోసం కడవరకు అండగా ఉంటానని నిరూపించాడు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, నాయకుడంటే కేవలం ఉపన్యాసాలు, హామీలే కాకుండా తనవారి కోసం ఎంతవరకైనా వెళ్లే వ్యక్తులల్లో ఒకడే మన మేఘన్న అని అభిమానులు చర్చించుకుంటున్నారు. వనపర్తి పట్టణం 31వ వార్డు కౌన్సిలర్ రాధాకృష్ణ అంతిమ సంస్కరణలలో పాల్గొని ఎమ్మెల్యే పాడేమోసారు, కడసారి నివాళులు అర్పిస్తూ కన్నీటి దారులతో మట్టి వేసి తన కుటుంబంలో వ్యక్తి మరణిస్తే ఏ విధంగా సంస్కరణలు చేస్తామో అదే తరహాలో ఎమ్మెల్యే దగ్గరుండి రాధాకృష్ణ అంతిమ సంస్కరణను పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాధాకృష్ణ కుటుంబానికి తాను ఎల్లవేళలా అండదండగా ఉంటారని పేర్కొన్నారు. తనను నమ్ముకున్న వారి కోసం ఎళ్ల వేలలా అండగా ఉంటానని ఆనందంలోనే కాదు.. ఆపద, సాపదలో కంటికి రెప్పలా చూసుకుంటానని.!! ఆచరణలో నిరూపించున్నారనీ, నాయకుడంటే తమ అవసరాల కోసం ఉ పయోగించుకుని, ఆతర్వాత నిలువున మోసం చేయడం కాదని.. కష్టాల్లో ఉన్న పార్టీ నాయకుల, కార్యకర్తలకుహౌన్నీ తానై నిలిచిన వారే నిజమైన నాయకుడు.. ఆయన్నే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అని పలువురు చరించుకున్నారు. రాధాకృష్ణ అంతిమ యాత్ర లో పాడే మోశారు. అంత్యక్రియలు పూర్తి అయ్యే వరకు అక్కడే ఉన్నారు. చివరిగా బొందపై మూడు దోసిళ్ల మట్టి వేసి కన్నీటి పర్యంతరమయ్యారు. నాయకుడంటే కేవలం ఉపన్యాసాలు, హామీలే కాకుండా తనవారి కోసంహౌఎంత వరకైనా వెళ్లే వ్యక్తుల్లో ఎమ్మెల్యేహౌ మేఘన్న ఒకరని నిరూపించున్నారు. అంతే కాకుండా తన నియోజకవర్గంలో మరణించిన వారికి పార్టీ నాయకుల, కార్యకర్తల సలహా మెరకు అంత్య క్రియలకు ఐదు ఆర్థిక సహాయం చేస్తూ ఔదర్యానిహౌచాటుకుంటున్నారు. ఈ అంత్యక్రియల్లో మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీ నివాస్ గౌడు, లక్కాకుల సతీష్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్య క్షులు చీర్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.హౌ

**రాధాకృష్ణ మృతి పట్ల సంతాపం తెలిపిన నేతలు...**

వనపర్తి కౌన్సిలర్ రాధాకృష్ణ మృతి పట్ల వివిధ పార్టీ ల కు చెందిన నేతలు సంతాపం, సానుభూతి తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి లు శ్మాసన వాటిక దగ్గర కు వెళ్ళిహౌపూల దండలు వేసి నివాళ్లర్పించారు. అదే విధంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి లు నివాళ్లర్పించారు. వారితో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మఖ్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

71 శాతం పోలింగ్ నమోదు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 13 (ప్రజా జ్యోతి): మహబూబ్ నగర్ పార్లమెంటుకు జరిగిన నాలుగవ విడత లోక్ సభ ఎన్నికల్లో మఖ్తల్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సాగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించగా సాయంత్రం









6 గంటల వరకు పెద్దగా క్యూలైన్లు లేకుండా వచ్చేవారు వస్తుండగా వేసిన వారు వెళ్లడం కనిపించింది. నియోజకవర్గంలో దాదాపుగా 71 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిసింది. నియోజకవర్గంలో మొత్తం 284 పోలింగ్ బూతులకు గాను ఎన్నికల్లో 1288 మంది సిబ్బంది పాల్గొన్నారు. నియోజకవర్గంలో 2,44173 మంది ఓటర్లు ఉండగా అందులో ఒక లక్ష 19809 మంది పురుషులు 1,24363 మంది మహిళలు ఇతరులు ఒకరు ఓటర్లుగా నమోదై ఉన్నారు. పోలింగ్ సందర్భంగా ఉదయం నుండి సాఫీగా సాగిన పోలింగ్ ప్రక్రియలో ప్రజలు స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్కడ ఎలాంటి చిన్న సంఘటనలు కూడా జరగకుండా పూర్తి ప్రశాంతంగా పోలింగ్ ముగియడంతో అధికార యంత్రం ఊపిరి పిలుచుకుంది.

## పడమటి అంజన్నను దర్శించుకున్న కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 13 (ప్రజా జ్యోతి): లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చల్లా వంశీచంద్ రెడ్డి ఇవాళ పోలింగ్ సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. గత కొంతకాలంగా ఆయన శ్రీ పడమటి అంజనేయ స్వామికి పలమ



భక్తుడిగా మారారు. పోలింగ్ సందర్భంగా మక్తల్ వచ్చిన ఆయన ముందుగా స్వామివారిని దర్శించుకుని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఎంపీ అభ్యర్థిని అర్చకులు అరవింద చారి శాలవాతో సత్కరించి తీర్థ ప్రసాదులు అందజేశారు. ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి వెంబడి స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నాయకులు గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి, జి .గోపాల్ రెడ్డి,కె.నాగిరెడ్డి , జి .లక్ష్మారెడ్డి,చంద్రకాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## సొంత ఊర్లో ఓటేసిన జడ్పీ చైర్పర్సన్ వనజ దంపతులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 13 (ప్రజా జ్యోతి): నారాయణపేట జెడ్పి చైర్పర్సన్ కె.వనజ ఆంజనేయులు గౌడ్ లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఇవాళ జరిగిన పోలింగ్ లో నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని తమ సొంత గ్రామమైన



మంథన్ గోడ్ గ్రామంలోని 129వ పోలింగ్ బూత్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. భర్త ఆంజనేయులు గౌడ్ ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ఓటు వేశారు. ఓటు వేసేందుకు వెళ్లి ఆమే క్యూలైన్లోని ఓటర్లను అభివాదం చేస్తూ ఓటర్లతో కలిసి క్యూలైన్లో వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటింగ్ సరళిని బట్టి కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి భారీ మెజారిటీతో ఎంపీగా గెలవబోతున్నారని పేర్కొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళిని పరిశీలించిన బిజెపి ఎంపి అభ్యర్థి డీకే అరుణ

-మూడు లక్షల మెజార్టీతో గెలుస్తానని డీకే అరుణ ధీమా

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 13 (ప్రజా జ్యోతి): మహబూబ్ నగర్ పార్లమెంటుకు జరిగిన నాలుగవ విడత లోక్





సభ ఎన్నికల్లో మహబూబ్ నగర్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ మఖ్తల్ పట్టణంలోని పలు పోలింగ్ బూతులను సందర్శించారు,మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ పరిధిలోని నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని మండల ప్రాథమిక పాఠశాలల 166,167,168 పోలింగ్ బూతులను పరిశీలించారు. పాలమూరు బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ మఖ్తల్ పట్టణంలో బిజెపి కార్యకర్తలతో కలిసి ముచ్చటించిన డీకే అరుణ తన గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. డీకే. అరుణ మీడియాతో మాట్లాడుతూ తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా 12 నుండి 15 స్థానాల్లో గెలుస్తుందని,మహబూబ్నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా ఎంపీ అభ్యర్థిగా 3 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందుతానని కాంగ్రెస్ పార్టీ వారు ఓటర్లకు డబ్బులు చూపి ప్రలోభాలకు గురి చేశారని,రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్న ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని,ఆరు గ్యారెంటిలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని,కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను చెప్పకుండా తనపై వ్యక్తిగత దూషణలు చేశారని,ఒక మహిళ అని కూడా చూడకుండా నన్ను కించ పరిచారని,సిఎం రేవంత్ రెడ్డితో సహా కాంగ్రెస్ నాయకులు అనేక రకాలుగా నాపై దూషణలు చేశారని,ఒక మహిళ ఎంపీ స్థానంలో పోటీ చేస్తే ప్రజా దారణ తట్టుకోలేక తనను ఓడించేందుకు విచ్చలవిడిగా మద్యం,డబ్బులు పంపిణీ చేశారని,కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల పాలనలో ప్రజలను నుండి తీవ్ర ఆసంతృప్తి కొని తెచ్చుకుందని,నరేంద్ర మోడి అభివృద్ధి పనులను చూసి దేశ భవిష్యత్ కోసం గ్రామ గ్రామాన యువకులు, మహిళలు, వృద్దులు భాజపాకు ఓటేసి మద్దతు తెలిపారని గెలుపుపై డీకే.అరుణ ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ అభ్యర్థి డీకే అరుణ తోపాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య,మఖ్తల్ అసెంబ్లీ కన్వీనర్ కర్నె స్వామి, బిజెపి మండల అధ్యక్షుడు బాయికాటి రాజశేఖర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవరెంటి నరసింహారెడ్డి, కాచువార్ ఎంపిటిసి బలరాం రెడ్డి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం భాస్కర్, జిల్లా నాయకులు బాల్చెడ్ మల్లికార్జున్, కల్లూరి నాగప్ప,కౌన్సిలర్లు చీరాల సత్యనారాయణ,కొండయ్య మరియు ఈసరి నాగప్ప, రేణుక నరసింహ,రంకుల ఆంజనేయులు,కే నరసింహ (పీకే), మహేష్ సాగర్, కురువ లింగం, రాజు తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ రవి నాయక్



మహబూబ్ నగర్ మే 1 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్ నగర్ పట్టణం లోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం సమీపం లో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం భవనం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం లో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జి.రవి నాయక్ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు.

## గురుకుంట లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపి అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ మే 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజక వర్గం నవాబుపేట మండలం



గురుకుంట లో సోమ వారం స్థానిక మండల పరిషత్ ఉన్నత పాఠశాల లో మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి

మహబూబ్ నగర్ మే 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ) పట్టణ పరిధిలోని టిటి గుట్ట శ్రీశ్రీశ్రీ స్వయంభూ తిరుమలనాథ స్వామి దేవాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అనంతరం టీచర్స్ కాలనీలోని బూత్ నెం 113 బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో సతీసమేతంగా తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఆనంతరం మీడియా తో మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగ పునాదుల పటిష్టత కోసం ప్రజలందరూ ఏకమై ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఓటరు పండుగలా భావించి తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అయన కోరారు. ప్రజలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో కొనసాగే విధంగా సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందిస్తున్న రాష్ట్ర సుపరిపాలనను ఆశీర్వదించేలా పాలమూరు ప్రజలు భాద్యతతో పోలింగ్ కేంద్రాలకు తరలిరావాలని అయన పిలుపునిచ్చారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కుటుంబసభ్యులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 13 (ప్రజా జ్యోతి): లోక్ సభ ఎన్నికల పోలింగ్లో భాగంగా నారాయణ పేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 161 పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సతీమణి లలితమ్మ,తల్లి రాములమ్మ సిస్టర్



కుమారులతో కుటుంబ సమేతముగా వచ్చి ఓటర్లతో పాటు క్యూలైన్లో వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భ గా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన అమూల్యమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి. దేశ భవిష్యత్తు మీరు వేసే ఓటు హక్కు పై ఆధారపడి ఉంటుంది అందుకే ప్రతి ఒక్కరు మన రాజ్యాంగం కల్పించిన ఈ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం దంపతులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 13 (ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని మండల పరిషత్ సెంట్రల్ ప్రైమరీ పాఠశాలలోని 164



పోలింగ్ బూత్ కేంద్రంలో మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో అధికార పార్టీ వ్యతిరేక పవనాలు చూస్తున్నాయని బి ఆర్ ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపొంద నున్నారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాకుండా ఈ లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు ఆలోచన చేసి తమ యొక్క అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ మార్కెట్ చైర్మన్లు నరసింహ గౌడ్,రాజేష్ గౌడ్, చిన్న హన్మంతు,అన్వర్ హుస్సేన్ ,జె.సాగర్,ఈశ్వర్ యాదవ్ ,శివారెడ్డి తదితరులు ఉన్నారు.

## డిప్యూటీ చీఫ్ లేబర్ ఆఫీసర్ శ్రీనివాసరావు వివరణ



ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన పరిశ్రమలకు నోటీసులు జారీ చేస్తాం. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పరిశ్రమల్లో పని చేయవద్దని ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఉద్దేశంతో సోమవారం సెలవు ప్రకటించారు. డిప్యూటీ చీఫ్ లేబర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, అన్ని పరిశ్రమల యాజమాన్యాలకు సెలవు ప్రకటించాలని తెలిపామన్నారు. సెలవు ప్రకటించని పరిశ్రమలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ చీఫ్ లేబర్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**సంగెం, మే 13,(ప్రజా జ్యోతి):** మండలంలోని వివిధ గ్రామాలలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం 7 నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటల కు ముగిసింది. సుమారు 80 శాతం నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఉదయం పోలింగ్ మందకోడిగా ప్రారంభమైనప్పటికీ 9గంటల నుంచి ఉపఅందుకుంది. కాగా 6 గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో ఉన్నటువంటి ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు అవకాశం కల్పించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు, పనులకు వెళ్లి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న పలువురు ఓటర్లు మినహా మండలంలోని గ్రామాలలో ఓటింగ్ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ సరలని సీఐ శ్రీనివాస్, ఎస్సై నరేష్ శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



**కేసముద్రం, మే 13 (ప్రజాజ్యోతి):** మండల లోని ఆయా గ్రామాల లోని పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. పోలింగ్ కేంద్రాల్లో ఉన్నటువంటి ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు అవకాశం కల్పించారు. కాగా దూర ప్రాంతాల నుండి వచ్చిన వారు పనులకు వెళ్లి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న పలువులు ఓటర్లు మినహా ఆయా గ్రామాలలోని ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారని పోలింగ్ అధికారులు తెలిపారు.

## రామవరంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రవీణ్ రావు



**కొడకండ్ల / జనగామ, మే 13 (ప్రజాజ్యోతి) :** మాజీ మంత్రి స్వర్గీయ నెమురుగొమ్ముల యతిరాజరావు కుమారుడు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ డాక్టర్ ఎన్. సుధాకర్ రావు సోదరుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ నాయకుడు నెమురుగొమ్ముల ప్రవీణ్ రావు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మండలంలోని రామవరం గ్రామంలో సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

## గాలి వాన బీభత్సం



**శాయంపేట మే 13 ప్రజాజ్యోతి:** మండలంలో ఆదివారం సాయంత్రం కురిసిన గాలి వాన కు ప్రజలు అతలాకుతలం అయ్యారు. పత్తిపాక గ్రామానికి చెందిన గజ్జి శీను దంపతులకు ఉన్నటువంటి రేకుల షెడ్డు, గాలి దుమారానికి రేకులు లేచిపోయి పగిలిపోయాయి.ఇంట్లో ఉన్న బట్టలు బియ్యం నిత్యవసర వస్తువులు తడిసి ముద్దయ్యాయి, దీంతో బాధితులు మా కుటుంబాన్ని ఆదుకోవాలి అంటూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. రెవెన్యూ అధికారులు సందర్శించి అకాల వర్షానికి నష్టపోయిన రైతులను మరియు బాధితులను ఆదుకోవాలని వారికి సరైన న్యాయం జరిగేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**శాయంపేట మే 13 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని 24 గ్రామాలలో పార్లమెంటు ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసాయి, ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు పోలీసు వారి ఆధ్వర్యంలో నిబంధనల ప్రకారం ఉదయం 6 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటర్లకు ఓటు బూతులోకి అనుమతి ఇచ్చారు.4 గంటలు దాటాక ఓటర్లను లోనికి రాకుండా గేట్లు వేశారు. దూర ప్రాంతం నుండి వచ్చిన కొందరు మాత్రం సమయానికి రాకపోవడంతో ఓటును వినియోగించుకోలేకపోయారు.

# ప్రభుత్వ నిబంధనలు పాటించని పరిశ్రమలు...

**ఇంట్రా బ్రిక్స్, మానస సీడ్స్, యుకిస్ సీడ్స్, ఎక్సుర్ట్,ఇతర పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలి.**



**మనోహరాబాద్, మే 13 ( ప్రజా జ్యోతి )** ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎన్నికల రాష్ట్ర కమిషనర్ ఆదేశాలు పాటించకుండా అధికారులు సోమవారం యధావిధిగా పరిశ్రమలు కార్మికులతో పని చేయించుకున్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కాలకల్ ,కూచారం ముప్పిరెడ్డిపల్లి పారిశ్రామిక ప్రాంతాలలో ఇంట్రా బ్రిక్స్, మానస సీడ్స్, యు కిస్, ఎక్సుర్ట్, పరిశ్రమలలో పనిచేసే కార్మికులు ఓటు వేయడానికి వెళ్లకుండా పనిచేస్తున్నామని కార్మికులు తెలిపారు.ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన సెలవు దినాన్ని తుంగలో తోక్కి పరిశ్రమలను యదేచ్ఛగా కొనసాగిస్తున్న పరిశ్రమల యజమాన్యాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఇతర రాష్ట్రాల కార్మికుల చేత కాళకల్, కుచారం, ముప్పిరెడ్డిపల్లి, పారిశ్రామిక ప్రాంతాలలో అనేక పరిశ్రమలు కార్మికుల చేత వెట్టిచాకిరి చేయించుకుంటూ కనీస వేతనాలు, ఈఎస్ఐ,పిఎఫ్ ఇతర మౌలిక సదుపాయాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ఇట్టి పరిశ్రమల పై ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, డిప్యూటీ కమిషనర్ లేబర్ పర్యవేక్షణ లోపమే సోమవారం, పరిశ్రమల కొనసాగిపే దీనికి నిదర్శనం అన్ని ఇలా అనేక పరిశ్రమలు కార్మికులను భయభ్రాంతులకు గురిచేసి ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన సెలవు దినాన్ని తుంగలో తొక్కి కొనసాగిస్తున్న పరిశ్రమలను ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ పర్యవేక్షణ చేసి సంబంధిత పరిశ్రమల యజమాన్యాల పై చర్యలు చేపట్టాలని కార్మికులు డిమాండ్ చేశారు.

# తడసి ముద్దయిన వడ్లు,మొక్కజొన్న



**శాయంపేట మే 13 ప్రజా జ్యోతి :** మండలంలోని పలు గ్రామాలలో రైతుల పరిస్థితి దారుణంగా మారింది.రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి , మొక్కజొన్న నేల పాలయింది. ఆదివారం సాయంత్రం బీభత్సమైన గాలివానకు పంటలన్నీ నేలకు ఒరిగాయి.కొంతమంది రైతులు చేతికి అందొచ్చిన పంటను కోసి ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొచ్చి ఆరబోశారు. వడ్ల పై తాడిపత్రిలు కప్పిన కూడా బీభత్సమైన గాలికి తాడిపత్రిలు లేచిపోయి వడ్లు తడిసి నీటి ప్రవాహానికి కొట్టుకపోయాయి, కొంతమంది రైతులు ఇటీవల కురిసిన వర్షానికి నేల తడిగా ఉండి వరి కోత మిషన్ నడవకపోవడంతో వరి కోయలేకపోయారు. సాయంత్రం కురిసిన గాలి వానకు పంట అంతా నేలకు ఒరగడంతో రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంట నీటి పాలు కావడం చూసినా రైతులు కంటతాడి పెట్టుకుంటున్నారు.

ప్రభుత్వం స్పందించి అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. తడిసిన వడ్లను కొనుగోలు చేసే విధంగా అధికారులు చొరవ తీసుకొని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని వేడుకుంటున్నారు.

# గ్యారెంటీలో పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్

- కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ప్రజలు గుణపాఠం చెబుతారు
- మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య



**రఘునాథపల్లి, మే 13 ( ప్రజాజ్యోతి):** రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల్లో స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్ తో కలిసి మాట్లాడుతూ బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలు ప్రజలను మభ్యపెట్టి పాలన చేశారని ఇప్పుడు రిజర్వేషన్ల పేరుతో మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు కచ్చితంగా ప్రాంతీయ పార్టీలనే ఈ ఎన్నికల్లో అధికారం సాధ్యమైతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో 14 సీట్ల వరకు గెలిచే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు ప్రజలకు సేవ చేసే కేసీఆర్ను ప్రజలు ఎప్పుడు మర్చిపోరని కెసిఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన వివరించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా వ్యవహరించకుండా ఇష్టరాజ్యంగా మాట్లాడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన ఆరోపించారు రైతులు మహిళలు పేదలకు యువతకు నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆయన మండిపడ్డారు రైతులకు ఇచ్చిన ఒక్క హామీలు కూడా కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోలేకపోయిందని అన్నారు మహిళలకు నేలకు 28 రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు 100 రోజుల్లో రైతులను సాగునీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు కాంగ్రెస్ పాలంలో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆయన వివరించారు తెలంగాణ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వై కుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండల నాయకులు జిట్ట వీరస్వామి యాదవ్, కావాటి రాజయ్య యాదవ్, కొడిదేటి శంకర్, ముప్పిడి శ్రీనివాస్.

# బస్సు డ్రైవరు నిర్లక్ష్యంతో ముగ్గురు మృతి

- మరో ముగ్గరికి తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలిలింప్
- డ్రైవర్ నిర్లక్ష్య మే కారణము అంటున్న స్థానికులు




**రఘునాథపల్లి, మే 13( ప్రజాజ్యోతి ):** రఘునాథపల్లి మండల కేంద్రంలో హెచ్పి బంక్ వద్ద ఆర్టీసీ గరుడ బస్సు మొబైల్ టిఫిన్ సెంటర్ వద్ద బైకు ఢీకొట్టడంతో ముగ్గురు మృతిచెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని హెచ్ పి హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది.స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన తెలుకలపల్లి రవీందర్(35) తన భార్య జ్యోతి(10)కుమారుడు భావేష్ తో కలసి హైదరాబాద్ నుండి తన టీ ఎస్ 30 బి 2801 స్కూటీపై తన వస్తున్నాడు. ఇదే క్రమంలో మండల కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంకు సమీపంలో గల మొబైల్ టిఫిన్ సెంటర్ వద్ద ఆగి టిఫిన్ చేస్తున్నారు.అదే సమయంలో హైదరాబాదు నుండి వరంగల్ వెళుతున్న వరంగల్ వన్ డిపో కు చెందిన టీఎస్ 09Z8 051 నెంబర్ గల గరుడ బస్సు అతివేగంగా వస్తు టిఫిన్ చేస్తున్న వారిపై దూసుకుపోవడంతో పాటు టిఫిన్ సెంటర్ ఢీ కొట్టింది. దీంతో జ్యోతి అక్కడికక్కడే మృతిచెందగా రవీందర్ తన కుమారుడు భావేష్ తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించే క్రమంలో ఇద్దరు మృతి చెందారు. అదేవిధంగా సోమయ్య కుంట తండాకు చెందిన టిఫిన్ సెంటర్ నిర్వాహకులు నునావత్ సంతోష్ కుమార్, శ్రీ కాంత్ లకు గాయాలు కాగా హైదరాబాద్ తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నరేష్ యాదవ్ సంఘటన వద్దకు చేరుకొని ట్రాఫిక్ అంతరాయం వాటిల్లకుండా చర్యలు తీసుకొని ఎస్ నమోదు చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఎన్ హెచ్ 163 హైదరాబాద్ భూ పాలపట్నం రోడ్డుపై మొబైల్ టిఫిన్ సెంటర్లు నెలకొల్పడంతో జనాలు గుమ్మ గుడి వాహనాలు పార్కు చేయడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని దీనిపై పోలీస్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ముగిసిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్



- 71..56 శాతం ఓటింగ్ నమోదు

**చిట్యాల మే 14 ( ప్రజా జ్యోతి)** మండలంలోని పలుగ్రామాలలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ముగిసింది . వరంగల్ ఎస్సీ పార్లమెం ట్ ఎంపీ పదవి కోసం సుమా రు 42 మంది అభ్యర్థులు బరిలో ఉండగా మండలంలోని 25 గ్రామ పం చాయతీలలో 38 పోలింగ్ బూత్ లను సిద్ధం చేశారు . సోమవారం ఉదయం ప్రారంభమైన పోలింగ్ కోసం మహిళలు యువత ఓటర్లు క్యూలైన్ పాటించారు . నూత నంగా ఓటు హక్కు కలి గిన యువతీ యువకులు ఉత్సా హంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు.మండలంలో 30,339 మంది ఓటర్ల ఉండగా 21711 మం ది ఓటర్లు ఓటు హక్కును విని యోగిం చు కున్నట్లు తహసి ల్దార్ ఖాజా మొహీనుద్దీన్ ఎంపీడీవో జయ శ్రీ లు తెలిపారు.గత శాసన స భ ఎన్నికల కంటే పార్లమెంటు ఎన్నికల పోలింగ్ శాతం తగ్గిం ది. ఈవీఎం ల మొరాయింపు లు లేకుండా పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పోలిం గ్ పూర్తయిన అనం తరం అధికారులు భారీ బందో బస్తు ప్రత్యేకమైన వాహనాలలో ఈవీఎం లను జిల్లా కేంద్రానికి తరలించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్



**టేకుమట్ల మే 14 ప్రజాజ్యోతి న్యూస్** మండలంలోని ద్వారక పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్ సొంత గ్రామంలో పోలింగ్ కేంద్రంలో ఓటు హ క్కు విని యోగించుకున్నారు ఈ సందర్భంగా కత్తి సంపత్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పా ర్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలను విని యోగించుకొని దేశంలో ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ వరం గల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసినలోక్ సభ ఎన్నికలు

- పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్



**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికలు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగడానికి బందోబస్తు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు. ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు, సహకరించిన ప్రజలకు ప్రజా ప్రతినిధులకు, కృతజ్ఞతలు తెలిపారు.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన లోక్ సభ ఎన్నికల పోలింగ్



**మర్కూక్ మే 13(ప్రజాజ్యోతి )** మర్కుక్ మండలంలోని అన్ని గ్రామాలలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఇప్పలగూడెంలో కోడూరి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం.ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు మన జన్మ హక్కు అని ఓటును వృధా చేసుకోవద్దని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. పలు గ్రామాలలో ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు.కేంద్ర ఎన్నికల నిబంధనల ప్రకారం మండల ప్రజలు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువత చాలా ఉత్సాహంగా తమ ఓటును వినియోగించుకొని పోలింగ్ కేంద్రం బయట సెల్ఫీలు దిగుతూ హంగామా చేశారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ రెడ్డి చాడ కరుణాకర్ రెడ్డి ప్రమోద్ చింటూరెడ్డి మాధవ్ రెడ్డి రెడ్డి వున్నారు.దూర ప్రాంతంలో ఉన్న ప్రజలు తమ స్వగ్రామం కు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట ప్రతినిధిప్రజాజ్యోతి:** సిద్దిపేట పట్టణంలోని భారత్ నగర్ అంబిటస్ స్కూల్ లో సోమవారం 114పోలింగ్ బూత్ లో కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా ప్రజలు పోలింగ్ లో పాల్గొంటున్నారు. అన్నారు. గతం లో కంటే ఎక్కువ పట్టణాలలో పోలింగ్ పెరుగుతుంది అన్నారు. ప్రశ్నించే గొంతుక ఉండలని ప్రజలు ఆలోచిస్తున్నారు అని మేధావులు,విద్యావంతులు పోలింగ్ లో పాల్గొనాలి అన్నారు. గత పార్లమెంటు ఎన్నికలలో కంటే పోలింగ్ శాతం పెరుగుతుంది.అన్నారు ప్రజలు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకువాలి అన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం: ఆంక్షరెడ్డి

**మర్కూక్ మే 13(ప్రజాజ్యోతి )** ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి లో యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం అని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని,ఓటు మన జన్మ హక్కు అని,ఓటును వృధా చేసుకోవద్దని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్, తాజా మాజీ సర్పంచ్ తిరుమల రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా ఓటు వేసిన ప్రజా పార్టీ బలపరిచిన బహుజన్ ముక్తి పార్టీ ఎంపీ అభ్యర్థి పెంట రమేష్

రాజపేట మే 13 (ప్రజా జ్యోతి)
భువనగిరి పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో సోమవారం రోజు కుటుంబ సమేతంగా తన స్వగ్రామం



రాజపేటలో ఏర్పాటుచేసిన బూతులో ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజా పార్టీ బలపరిచిన బహుజన్ ముక్తి పార్టీ ఎంపీ అభ్యర్థి పెంట రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలు పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాలలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగుతుందని , పోలింగ్ కు పోలీస్ ఉన్నతాధికారులు ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేశారని , పోలింగ్ బూత్ ల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచినీటి సదుపాయాలు , ఓటర్లు ఎండలో నిలబడకుండా టెంటులు ఏర్పాటు చేయడంతో రాజపేట మండల కేంద్రంలోని ఓటర్లు క్యూ పద్ధతిని అనుసరిసు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కొనసాగేందుకు సహకరిస్తున్న పోలింగ్ సిబ్బందికి , పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీ ఖాయం

### జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొనకొండ రమేష్

తుంగతుర్తి ప్రతినిధి మే 13 (ప్రజా జ్యోతి)
దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని, ప్రధాని రాహుల్ గాంధీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ



మెజార్టీతో గెలవడం ఖాయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొరకొండ రమేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆగస్టు 15 నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. కావున చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం కాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నకేరికంటివిజయ్, వగల గాని దశరథ నకేరికంటిఅయోధ్య,కాసర్ల రాములు,దాచేపల్లి సతీష్, మంగళపల్లి నాగరాజుకాసర్లచంద్రయ్య,నాగయ్య,చంటిగురుమూర్తి,మహేష్ ,హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

భువనగిరి,మే 13 (ప్రజాజ్యోతి)
సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 30,31వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు.ఈ సందర్భంగా మైనారిటీ



నాయకులు మజహర్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి అత్యధిక ఓట్లు పడ్డాయని ప్రజలందరూ స్వచ్ఛందంగా తమ ఓటును వినియోగిం చుకున్నారని అన్నారు.అదే విధంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి లక్ష మెజారిటీ తో గెలుస్తున్నారని ధీమా వ్యక్తం చేసారు.ఓటు వినియోగిం చుకున్న వారిలో సీనియర్ నాయకులు ఎండీ ఆబెద్ అలీ,మాజీ కౌన్సిలర్ లాయిక్ అహ్మద్,రాషెద్ హుస్సేన్, కామిల్ వాహెద్ అహ్మద్,బబ్బు గౌస్,తదితరులు పాల్గొన్నారు

## ఓటు హక్కు వినియోగించుకున్న మునిసిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి:

హుజూర్ నగర్ మే 13 (ప్రజా జ్యోతి)

హుజూర్ నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ గేల్లి అర్చన రవి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైన దాని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరినారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర నీటిపారుల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ పార్లమెంటు స్థానం నుండి రఘువీర్ భారీ మెజార్టీతో విజయం సాధించబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అమరబోయిన సతీష్, ఎర్రం శెట్టి పిచ్చయ్య, సమ్మెట సుబ్బరాజు, గాయత్రీ భాస్కర్, ఊహ, ఎలమంద, నరసింహారావు, ఎం రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు

### రాచకొండ సీపీ తరుణ్ జోషి ఐపీఎస్




భువనగిరి,మే 13 (ప్రజాజ్యోతి)
రాచకొండ కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపిఎస్,సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల నిర్వహణ,బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మహేశ్వరం జోన్,ఎల్బినగర్ జోన్,మల్కాజిగిరి జోన్, భువనగిరి,జోన్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి ఎన్నికల సరళిని పరిశీలించారు.పోలింగ్ ప్రక్రియ ఎటువంటి అవాం తరాలు,లేకుండా ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. రాచకొండకు సంబంధించిన ఆరువేల మంది పోలీసు సిబ్బంది,తోపాటు 2500 మంది అదనపు కేంద్ర బలగాలు సంయుక్తంగా బందోబస్తు విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు.ముందస్తుగా తీసుకున్న భద్రత చర్యల వల్ల పకడ్బందీ ఏర్పాట్ల మూలంగా ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగడం లేదని పేర్కొన్నారు.రాచకొండ ఐటీ సెల్ ద్వారా,సోషల్ మీడియా అకౌంట్లను నిర్వహిస్తున్నామని, ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్నట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని



తెలిపారు.ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియను, నిష్పాక్షికంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా నిర్వహించడానికి ఎన్నికల అధికారులతో కలిసి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కమీషనర్ వెంటఆయా జోన్ ల డీసీపీలు యాదాద్రి,భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర,ఐపిఎస్, ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్,మల్కాజిగిరి డీసీపీ పద్మజ ఐపీఎస్, మహేశ్వరం డీసీపీ,సునీత, ఏసీపీలు మరియు ఇతర అధికారులు ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

సంస్థాన్ నారాయణపురం,మే 13, (ప్రజాజ్యోతి) :
ఆదివారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సంస్థాన్ నారాయణపురం



మండలం లింగంవారి గూడెం లో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దంపతులు , మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి, చెల్లమల నరసింహారెడ్డి లు స్వగ్రామం మల్లారెడ్డిగూడెం గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, సర్వేల్ గ్రామంలో జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్ లు తమ ఓటు హక్కును నియమించుకున్నారు.

## భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం

నార్కట్ పల్లి మే 13( ప్రజా జ్యోతి)



పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీ సాధించి చరిత్ర సృష్టిస్తుందని ఆ పార్టీ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. సోమవారం మండల పరిధిలోని వివిధ వార్డుల్లో గల పోలింగ్ బూత్ వద్ద ఉన్న పార్టీ కార్యకర్తలతొ కలిసి ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్య, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, జనగా కనకయ్య యాదవ్, బొంబాయి నరసింహ, సట్టుసత్తయ్య, ప్రజ్ఞాపూరం సత్యనారాయణ, జొన్నల గడ్డ రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిఅర్ఎస్ కు కరువైన ఏజెంట్లు

అనంతగిరి మే13 (ప్రజా జ్యోతి)
గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ ఏర్పాటు దగ్గర నుండి తనకంటూ ఎదురులేదంటు రాజముద్ర వేసుకున్న ఘనత బిఆర్ఎస్ కే దక్కుతుంది. శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఓటమిని చవిచూసింది. నాటి నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం లోక్సభ ఎన్నికల్లో తన ఉనికిని కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంది.ప్రస్తుత ఈ ఎన్నికల సమయంలో ఓటింగ్ కేంద్రాల్లో కూర్చునేందుకు ఏజెంట్లు కరువయ్యారు. కొన్ని గ్రామాల్లో ఏజెంట్లు ఉన్న నామమాత్ర పనులు మాత్రమే చేస్తున్నారు.

## "అసెంబ్లీ" ఎన్నికల జోష్ తోనే

### చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యం

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్

తుంగతుర్తి మే 13 ( ప్రజాజ్యోతి)
గత అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మందుల సామెల్ కు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండు ఒకటేనని, గెలవనిచోట్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేతులెత్తేసి బీజేపీ అభ్యర్థికి ఓటు వేయాలని



ఇచ్చిన భారీ మెజార్టీ జోష్ తోనే... భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు తధ్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం గుమ్మడవెల్లి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసి అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ... భువనగిరి లోక్ సభ స్థానంలో కాంగ్రెస్ బిజెపి మధ్య పోటీ ఉందన్నారు.రాష్ట్రంలో చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మతోన్మాద బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రాజ్యాంగ రిజర్వేషన్లు విషయంలో అనుసరిస్తున్న విధానాలతో ఓటమి ఖాయమన్నారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను అప్పగిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవుతుందన్నారు. రాష్ట్రంలో 14 సీట్లలో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంటు ఎన్నికలు

### ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

తుంగతుర్తి మే 13 (ప్రజా జ్యోతి)
పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ తుంగతుర్తి మండల వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసింది. సోమవారం జరిగిన భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పలువురు రాజకీయ



ప్రముఖులు ,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలోని అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో ఎమ్మెల్యే మందుల సామేలు దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా శాలిగౌరారం మండలం బాలిశెట్టి గూడెంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. తుంగతుర్తి మండలం తూర్పుగూడెం గ్రామంలో సూర్యాపేట జిల్లా జడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు దంపతులు, తిరుమలగిరిలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, వెలుగు పల్లి లో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, టీపీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, తుంగతుర్తిలో పీసీసీ సభ్యులు రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, గానుబండ గ్రామంలో ఓబిసి సెల్ మండల అధ్యక్షులు రుద్ర రామచంద్రు, ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు గ్రహీత సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు నల్లు రామచంద్ర రెడ్డి, తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తుంగతుర్తి మండలంలోని పలు గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలుస్తారని ఎవరికి వారే ధీమా వ్యక్తం చేశారు. ఓటు అనేది సామాన్యుల స్వరమని... పాలకులని ప్రశ్నించేందుకు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని నేతలు సూచించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే మతతత్వానికో, ప్రాంతీయతత్వానికో, కులతత్వానికో, ఇతరత్రా ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు ఓటు వేయాలని కోరారు.ఖ

## ఓటు హక్కు వినియోగించుకున్న మైనార్టీ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు

భువనగిరి,మే 13 (ప్రజాజ్యోతి)
2024 పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి భువనగిరి పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో ఓటు హక్కు వినియోగించుకున్న మైనార్టీ జర్నలిస్ట్




ఫెడరేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండి ఇంతియాజ్ అహ్మద్ మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఇస్తియాక్ అహ్మద్ ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పట్టణంలో ఓటింగ్ శాతం పెరిగిందని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పోలింగ్ బూత్లకు తరలి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని అన్నారు. అదేవిధంగా భువనగిరిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు,జరగడానికి పోలింగ్ బూత్ లలో అన్ని రకాల సదుపాయాలు కల్పించిన ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కు మరియు యంత్రాంగానికి అలాగే పోలీస్ సిబ్బందికి, మున్సిపల్ శాఖ కు, అంగన్వాడీ ,హెల్త్ సెంటర్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవా దములు తెలిపారు.

## నల్లగొండలో అత్యధిక మెజారిటీతో బిజెపి చరిత్ర సృష్టిస్తుంది -శానంపూడి

- యువత మోడీ వైపు చూస్తున్నారు..

ఊహకందని ఫలితాలు వస్తాయని ధీమా

- మిర్యాలగూడలో ఓటింగ్ సరళి పరిశీలన

మిర్యాలగూడ, మే 13, ( ప్రజా జ్యోతి ):
పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో నల్లగొండలో బిజెపి అత్యధిక మెజార్టీ సాధించి చరిత్ర



సృష్టిస్తుందని ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని పలు పోలింగ్ బూతుల్లో ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల్లో, పల్లెల్లో ప్రతి ఒక్కరూ కేంద్రంలో మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ముఖ్యంగా యువత మోదీ పరిపాలన తీరు పై సంతృప్తిగా ఉన్నారని, గతానికి భిన్నంగా పట్టణాల్లో కంటే పల్లెల్లో యువత మోడీపై ఆదరణ చూపుతున్నారని అన్నారు. ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గం లో ఊహకందని ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక స్థానాలను బిజెపి గెలుచుకుంటుందని జోస్యంచెప్పారు. ఈ కార్యక్రమంలో హనుమంత రెడ్డి, పురుషోత్తం రెడ్డి, చిలుకూరి శ్యామ్, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేను ఓటు వేసా.. మీరు వేయండి.. మంత్రి ఉత్తమ్

కోదాడ టౌన్ మే 13 (ప్రజా జ్యోతి)
భారత దేశం లో ప్రజాస్వామ్యం కోనసాగాలంటే ప్రతి ఒక్కరు ఓటు వేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ లో ఓటు హక్కు ను వినియోగించుకున్న అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో ఇప్పటివరకు ఓటింగ్ శాతం తక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఇళ్ల నుండి బయటకు వచ్చి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు నేను ఓటు వేశాను మీరు ఓటు వేయండి అన్నారు. భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పద్మావతి టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి , రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేవిల్ ఎన్ ప్రసాద్ ,ఈదుల కృష్ణ య్య తదితరులు ఉన్నారు



## రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల పై దాడులు కొనసాగుతాయి

- ఎంపీ ధర్మపురి అరవింద్



**బోధన్ మే 13( ప్రజా జ్యోతి )** బోధన్ పట్టణంలోని ఉద్మిర్ గల్లీలో బూత్ నంబర్ 69 లో కాంగ్రెస్ బిజెపి కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది ఈ ఘర్షణలో బిజెపి కార్యకర్త నవీన్ కు తీవ్ర గాయాలయ్యాయి గాయపడిన నవీన్ ను బోధనలో ఎంపీ అరవింద్ పరామర్శించారు గొడవ జరిగిన తీరును నవీన్ ని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే హిందువుల పై దాడులు కొనసాగుతాయని రాష్ట్రం తీవ్రవాదులకు అడ్డంగా తయారవుతుందని తీవ్ర ఆరోపణలు చేశారు దేశం సుభిక్షంగా ఉండాలంటే మోడీ మరోసారి ప్రధాని కావాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే హిందువుల వ్యతిరేక పార్టీ అని ఎంపీ ఆరోపించారు నవీన్ పై దాడి చేసిన వ్యక్తులను కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ కోరారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి పట్టణ అధ్యక్షుడు కొలిపాక బాలరాజ్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్





**మాక్లూర్,ప్రజాజ్యోతి,మే 13** పార్లమెంట్ ఎన్నికలు మండల పరిధిలో ప్రశాంతంగా ముగిసాయి.ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ నిర్వహించారు. ఉదయం నుండే ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు.మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునేందుకు యువ ఓటర్లు ఆసక్తి చూపారు. మాణిక్ బండర్ పోలింగ్ కేంద్రాన్ని నిజామాబాద్ ఏసిపి రాజ వెంకటరెడ్డి పరిశీలించారు. మాక్లూర్ మండల కేంద్రంలో గల పోలింగ్ కేంద్రాన్ని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సందర్శించారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

### గత యాసంగితో పోలిస్తే

## ఈ సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

- పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13.** గత యాసంగితో పోలిస్తే ఈ సీజన్ లో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామని జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు అన్నారు. సోమవారం టేక్రియాల్ లో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రాన్ని, గాంధారి, సదాశివనగర్ మండలాలలోని రైస్ మిల్లులను పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందం తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రబీ సీజన్ లో ఇప్పటి వరకు 41,309 మంది రైతుల నుండి 518 కోట్ల విలువ గల 2 లక్షల 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలతో తల్లడిల్లుతున్న రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని, మిల్లర్లు కూడా ధాన్యాన్ని త్వరత్వరగా దించుకొని ట్రక్ షీట్ జారీచేయాలని ఆదేశించారు. కేంద్రంలో తూకం వేసి ఉంచిన ధాన్యం బస్తాలను వెంటనే మిల్లలకు తరలించాలన్నారు. ధాన్యపు కుప్పలపై టార్పాలిన్లు కప్పి ఉంచడంపై నిర్వాహకులను ప్రశంసిస్తూ, వాతావరణ పరిస్థితులను బట్టి అప్రమత్తంగా ఉంటె ధాన్యం తడవకుండా కాపాడవచ్చని, రైతులు కూడా ఆందోళనకు గురికారని అన్నారు. అనంతరం గాంధారి మండలం జువ్వాడి లోని ఓం శివ ఆగ్రో ఇండస్ట్రీస్ బాయిల్డ్ రైస్ మిల్లును, సదాశివనగర్ మండలంలోని భూంపల్లి లో గల లక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్ ను సందర్శించారు. రెండు లారీలలో ధాన్యం అన్ లోడ్ అవుచుండగా మరో 10 లారీలు వేచి ఉండడాన్ని గమనించి హమాలీలను అధిక సంఖ్యలో పెట్టుకొని త్వరగా అన్ లోడ్ చేసుకొని, ట్రక్ షీట్ జారీచేయాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున లారీలు వచ్చిన వెంటనే అన్ లోడ్ చేసుకొని లారీలను కొనుగోలు కేంద్రాలకు త్రిప్పి పంపితే వెంటనే లోడింగ్ చేయడానికి అవకాశముంటుందని అన్నారు.

## కాంగ్రెస్ నాయకుల దౌర్జన్యం.. బీజేపీ నాయకుల పై దాడి






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి మే 13** అధికారం ముసుగులో కాంగ్రెస్ పార్టీ గుండాయిజం చేస్తుంది అని బీజేపీ నాయకుల పై బెదిరింపులకు పాల్పడుతూ దాడులు చేస్తుంది ఆదివారం అర్థ రాత్రి ఎల్లారెడ్డి నియోజకవర్గం, లింగంపేట మండలంలో 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీ నాయకుల కార్లను ధ్వంసం చేసి మూకుమ్మడిగా దాడి చేశారు. మానవత్వం లేకుండా 50 మంది కాంగ్రెస్ నాయకులు గుండాల మాదిరిగా ముగ్గురు బీజేపీ నాయకులను ఎక్కడ బడితే అక్కడ కొట్టి దాడి చేశారు.అధికార కాంగ్రెస్ పార్టీకి పోలీసులు వత్తాసు పలుకుతూ దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను బయటికి వదిలేసి దాడికి గురి అయిన బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

**దాడిని ఖండించిన ఎంపీ బీబీ పాటిల్..!**

బీజేపీ నాయకుల పై కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడిని ఎంపీ బీబీ పాటిల్ తీవ్రంగా ఖండించారు పోలీసులు వెంటనే దుండగులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు దాడుల సంస్కృతి మంచింది కాదు అని, ఇలాంటి ఘటనలను మనం అందరం ముక్త కంఠంతో ఖండించాల్సిన అవసరం ఉంది అన్నారు. దాడికి గురైన బీజేపీ నాయకుడు రామ కృష్ణ మరియు ఇతర నాయకులతో ఎంపీ బీబీ పాటిల్ ఫోన్ లో మాట్లాడారు.గుండా రాజ్యాన్ని పెంచి పోషిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ప్రజలు కోరారు.

### ఓటు హక్కును వినియోగించుకున్న

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13** మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలలో స్వచ్ఛందంగా తన యొక్క ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని, సోమవారం సాయంత్రం 6 గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు మన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఓటు ఉన్న ప్రతి ఒకరు తమ యొక్క ఓటును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## నిరంతర విద్యుత్ సరఫరా



**ప్రజా జ్యోతి, నందిపేట్.** నందిపేట్, మాక్లూరు మండలాల పరిధిలోని గ్రామాల్లో పోలింగ్ సమయంలో నిరంతరంగా విద్యుత్ ను సరఫరా చెయ్యడంతో విద్యుత్ శాఖ అధికారులు సిబ్బందినీ ప్రజలు ప్రశంసిస్తున్నారు. రెండు మండలాల పరిదిలో ఎక్కడ కూడా నిమిషం విద్యుత్ లో అంతరాయంలో ఇబ్బంది రాకుండా ఏడీ అశోక్ నిరంతరం గ్రామాలను పరిశీలించారు. పోలింగ్ సమయంలో విద్యుత్ సరఫరాలో సహకరించిన విద్యుత్ సిబ్బందిని అశోక్ అభినందించారు.

## కాంగ్రెస్ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే సుదర్శనరెడ్డి ధీమా



**నవీపేట-ప్రజాజ్యోతి,మే-13.** పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సీట్లు కైవసం చేసుకోవడం ఖాయమని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆయన తన స్వగ్రామమైన నవీపేట మండలం సిరనపల్లి లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడ్తూ తనకు అందిన సమాచారం మేరకు రాష్ట్రంలో ఓటర్లు కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసేందుకు మొగ్గు చూపారన్నారు. దేశంలో అభివృద్ధికానీ, పలు ప్రాజెక్రుల నిర్మాణం గత కాంగ్రెస్ పాలన హయాంలోనే జరిగిందనే వాస్తవాన్ని ప్రజలు గుర్తించారని, భాజపా హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యమని తెలుసుకున్నారని ,అందుకే మరోసారి కాంగ్రెస్ పట్ల మొగ్గుచుపారని అభిప్రాయ పడ్డారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు వున్నారు.

## రెంజల్ మండలంలో 81.14% పోలింగ్ శాతం నమోదు



**రెంజల్ ప్రజా జ్యోతి మే 13 :** నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో నిర్వహించగా, ఓటర్లు బార్లు తీరి ఓటు హక్కును వినియోగించుకోవడంతో రెంజల్ మండలంలో 81.14% నమోదైనట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మండలంలో 17 గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 29 వేల 357 ఓటర్లు ఉండగా పోలింగ్ నిర్వహించగా, 23821 ఓటర్లు ఓటును వినియోగించుకోవడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నమోదు ప్రక్రియ పూర్తయినట్లు అధికారులు తెలిపారు.

### ఈవీఎం మొరాయింపుతో

## ఆలస్యంగా ప్రారంభమైన ఎన్నికలు



**సిరికొండ, మే 13 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండలంలోని చిన్న వాల్గోట్ గ్రామంలో ఉదయం ఏడు గంటలకు ప్రారంభం కావలసిన ఎన్నికలు ఈవీఎం మొరాయింపుతో ఎనిమిది గంటలకు ప్రారంభించారు. వివరాల్లోకి వెళితే ముందుగా మాక్ పోలింగ్ నమూనా ఎన్నికలు నిర్వహించగా పనిచేస్తుందని, తిరిగి ఒరిజినల్ ఓటు ప్రారంభించే సమయానికి ఈవీఎం మొరాయించి ఇన్వాల్యుడ్ ఓట్ అని రావడంతో గంటసేపు నానా ఇబ్బందులు పడ్డారు అనంతరం పోలింగ్ ఆఫీసర్ చరవాణిలో ఇంజనీర్ ను సంప్రదించి డియర్ చేయడంతో గంటసేపటి తరువాత ప్రారంభమయ్యాయి ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన ప్రజలు ఈవీఎం పని చేయకపోవడంతో అసహనానికి గురయ్యారు.

## జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకున్న పోగ్రెసివ్ జర్నలిస్టు అసోసియేషన్

- కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అశన్న దంపతులు




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ .అండ్ .బి కార్యాలయంలో ఏర్పాటు చేసిన బూత్ నెంబర్ 253 లో తమ యొక్క ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అశన్న మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలలో స్వచ్ఛందంగా తమ యొక్క ఓటును స్వచ్ఛందంగా వినియోగించు కోవడం జరిగిందని. ఓటు అనేది భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఆయుధమని మేము ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని తమ యొక్క ఓట్లను అందరూ స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని కోరారు.

### బోధనలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## చెదురు మొదురూ సంఘటన మినహా అంతా ప్రశాంతం

**బోధన్ మే 13( ప్రజా జ్యోతి )** బోధన్ అసెంబ్లీ నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది తీవ్ర ఎండలకు దృష్ట్యా ఏడు గంటలకు ప్రారంభం కాదని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుటకు బారులు తీరారు ఎండలకు భయపడి ప్రజలు ఉదయాన్నే పోలింగ్ సెంటర్ల వద్ద బారులు తీరారు ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద భారీ లైన్లు కనిపించాయి మధ్యాహ్నం కొద్దిసేపు మందకుడిగా సాగిన పోలింగ్ సాయంత్రానికి ఊపందుకుంది ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ సరళిని పరిశీలిస్తే ఉదయం 11 గంటల వరకు 29.46 శాతం పోలింగ్ నమోదయింది మధ్యాహ్నం ఒంటిగంట వరకు 47. 81 శాతం పోలింగ్ నమోదు కాగా 3 గంటల వరకు61.48 శాతంగా నమోదు కాగా సాయంత్రం 5గంటల వరకు 70.86 శాతంగా నమోదు అయింది ప్రశాంతంగా పోలింగ్ ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న శతాధిక వృద్ధురాలు



**సిరికొండ, మే 13 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండలంలోని నర్సింగ్ పల్లి గ్రామపంచాయతీలో 101 సంవత్సరాల వృద్ధురాలు ప్రేమలతో సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ... గత నాలుగు తరాలుగా ఎన్నికలను చూస్తున్నానని ఇప్పుడు ఎంపీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషంగా ఉందని శతాధిక వృద్ధురాలు అన్నారు ఆమెతోపాటు 74 సంవత్సరాల సత్యమ్మ, ఇమ్మానుయేల్ ,రేచల్ లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇమ్మానియేల్ మాట్లాడుతూ తమ యొక్క బామ్మ 101 సంవత్సరాల తర్వాత కూడా ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషకరమని అన్నారు.

### ఓటు హక్కును వినియోగించుకున్న

## బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి



**సిరికొండ, మే 13 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సిరికొండ మండల వాస్తవ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ తన స్వగ్రామం రావుట్ల గ్రామంలో కుటుంబ సమేతంగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... చదువుకున్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు వజ్రాయుధం లాంటిదని అన్నారు. తప్పక తెలంగాణను అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఆయనకు కోరారు. కార్యక్రమంలో ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ స్థానిక మాజీ సర్పంచ్ భూదెవ్వా రాజన్న,మాజీ ఉప సర్పంచ్ రఘువాస్, బాజిరెడ్డి అజయ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### ఓటు హక్కు వినియోగించుకున్న

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13.** ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అది మన బాధ్యత అని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వడ్డెర కాలనీలో గల 214 బూత్ నంబర్లో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఓటు అనేది మనకు ఆయుధం లాంటిదని దానిని ఉపయోగించుకోవాలని సూచించారు. పోలింగ్ శాతం పెంచేందుకు ప్రతి ఒక్క ఓటర్ కృషి చేయాలని పేర్కొన్నారు. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని 6 గంటల లోపు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాయకులు పాల్గొన్నారు.

## సైకిల్ పై పోలింగ్ వృద్ధులకు కనీస సౌకర్యం కల్పించలేదు

**నిజాంసాగర్ మే 13 ప్రజాజ్యోతి** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ లో భాగంగా వృద్ధులకు కనీస సౌకర్యం కల్పించలేదు. ఓటు హక్కును వినియోగించుకోవాలన్న బాధ్యతతో ఓ వృద్ధురాలిని సైకిల్ పై కూర్చోబెట్టి పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లారు. అధికారులు వృద్ధులకు కనీస సౌకర్యాలను కనిపించలేదని అధికారులు పై పలువురు మండిపడ్డారు.



## ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్నారు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 13.** ఓటర్లు ఎంతో ఉత్సాహంగా ఉదయం 7 గంటలకే పోలింగ్ బూతులకు వెళ్లి వరుసలో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుంటున్నారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం జహీరాబాద్ పార్లమెంటు నియోజక వర్గానికి జరుగుతున్న పోలింగ్ సరళిని, పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలను కలెక్టర్, అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ లు పరిశిలించారు. స్థానిక జిల్లా పరిషద్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 245 మహిళా పోలింగ్ బూతులో తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ డ్రైవర్స్ కాలనీలోని 187 వ పోలింగ్ బూతులో ఓటు వేశారు. జిల్లా పరిషద్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా పోలింగ్ బూతును, పాత ఆర్ అండ్ బి అతిధి గృహంలో ఏర్పాటు చేసిన దివ్యంగుల పోలింగ్ బూతులను ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బావయ్యను అభినందించారు. పోలింగ్ బూతులు పండుగా వాతావరణం తలపిస్తున్నాయని పలువురు ఓటర్లు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నందున ఓటర్లు సాధ్యమైనంత వరకు ఉదయం వేళలోనే తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ వెంట ఎన్నికల సంఘం పేర్కొన 12 రకాల గుర్తింపు కార్డులో ఏదో ఒకటి వెంట తీసుకెళ్లాలని, మొబైల్ ఫోన్లు అనుమతి లేదని స్పష్టం చేశారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా మూడు నియోజక వర్గాలలో పోలింగ్ సరళి, కదలికలు పరిశీలిస్తూ అధికారులు పలు సూచనలు చేశారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి

**పూర్తిగా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**హుస్నాబాద్, మే 13 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటు వేయడానికి హుస్నాబాద్ బస్ స్టాప్ నుండి కరీంనగర్ వెళ్ళే బస్సులో స్వయంగా టికెట్ తీసుకొని ప్రయాణించి జూనియర్ కాలేజి స్టాప్ వరకు కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించారు. అనంతరం జూనియర్ కాలేజి లో కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ చెప్పినట్టుగా భారత పౌరునిగా ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి నా ఓటు హక్కు వినియోగించుకున్నాని అన్నారు.బాధ్యత గల పౌరులుగా ప్రజలందరూ విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే మతతత్వానికో, ప్రాంతీయ తత్వానికో ఇతరత్రా ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛ గా మీ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.
పూర్తిగా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యం నిలవాలంటే అఖండ భారతదేశం లోపల ఓటు అనే ఆయుధం ద్వారా అనేక అంశాలు మారుతుంటాయి అన్నారు. ప్రతి పౌరుడు విధిగా ఎన్ని పనులు ఉన్న ఎన్ని బాధ్యతలు ఉన్న విధిగా తమ ఇటు హక్కును వినియోగించుకోవాలి ఇది మన బాధ్యత అని తెలిపారు.






## ఓటు హక్కు వినియోగించుకున్న అర్చరీ క్రీడాకారిణి

*** తొలిసారి ఓటింగ్ వేసిన అనన్య ఇరుగు**

ప్రజాజ్యోతి మెదక్ ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల్లో అల్ ఇండియా యూనివర్సిటీ,నేషనల్ అర్చరీ క్రీడాకారిణి అనన్య ఇరుగు తొలిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పార్లమెంట్ పోలింగ్ డే సందర్భంగా సోమవారం మెదక్ పట్టణంలోని పెద్ద బజార్ 160 పోలింగ్ కేంద్రంలో రిటైర్డ్ ఫీజికల్ డైరెక్టర్ పి డి ఆనందం మనుమరాలు అల్ ఇండియా యూనివర్సిటీ,నేషనల్ అర్చరీ క్రీడాకారిణి అనన్య ఇరుగు తొలిసారి ఓటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో మొదటిసారిగా ఓటు వేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశ ప్రజలకు ఉత్తమ పరిపాలన అందించే నాయకులకు ఓటు వేయాలన్నారు. ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని చాలా విలువైనదన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేసి ప్రజాస్వామ్యంను కాపాడాలని సూచించారు.ముఖ్యంగా యువత చేతిలో దేశ భవిష్యత్తు ఉందని తెలిపారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన ఆవుల



కొల్చారం ప్రజాజ్యోతి : పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ లో భాగంగా సోమవారం నాడురంగంపేట,సంగాయపేట, వరిగుంతం,కొల్చారం మండల కేంద్రాలలో జరిగే పోలింగ్ సరళిని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సరళిని పరిశీలించారు.ఈ సందర్బంగా అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం కృషి చేయాలనీ కోరారు. మండల ముఖ్య నాయకులతో మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి కి ఏ మేరకు మెజార్టీ ఓట్లు వస్తాయనే అరా తీసారు.మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్,మాజీ సర్పంచ్ లు గజినీ వెంకట్ గౌడ్, మన్నే శ్రీనివాస్, గడ్డ మీది నర్సిములు,సీనియర్ నాయకులు శేఖర్, అల్లు మల్లారెడ్డి,వజ్జెల శేఖర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, యేళ్లుగారి శ్రీనివాస్ రెడ్డి,అక్రమ్, బాలరాజు, గోవర్ధన్,సుదీర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## వేదాన్ష్ పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాయపోల్ మే 13 ప్రజాజ్యోతి:** పుట్టినరోజు వేడుకలు అంటేనే అంగరంగ వైభవంగా విందులు వినోదాలతో ఎంతో ఆడంబరంగా జరుపుకునే నేటి రోజులలో తమ కుమారుడు పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పోతరాజు మాధవి-పర్ష రాములు దంపతులు. సోమవారం రాయపోల్ మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పోతరాజు మాధవి-పర్ష రాములు దంపతులు తమ చిన్న కుమారుడు వేదాన్ష్ పుట్టినరోజు సందర్భంగా రాయపోల్ మండలం లింగారెడ్డి పల్లి గ్రామంలో తల్లిదండ్రులు మరణించిన ముగ్గురు పిల్లలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పోతరాజు పర్ష రాములు మాట్లాడుతూ లింగారెడ్డి పల్లి గ్రామంలో మచ్చ సుజాత స్వామి దంపతులు 10 సంవత్సరాల క్రితమే మృతి చెందారు. వారికి సంధ్య దివ్య బిక్షపతి ముగ్గురు పిల్లలు ఉండగా వారి ఆలనా పాలన నానమ్మ మచ్చ దుర్గమ్మ చూసుకునేది. రెండు నెలల క్రితం దుర్గమ్మ కూడా మృతి చెందడంతో ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. వారి ఆలనా పాలన చూసేవారే కరువయ్యారు. సమాజంలో ఎంతోమంది ధనవంతులు ఉన్నారని కానీ ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచన అందరికీ ఉండదన్నారు. నేటితరం మనుషులలో స్వార్థం ఎక్కువైందని ఎంత సంపాదించిన సంతృప్తి చెందడం లేదన్నారు. మేము సంపాదించే సంపదనలో కొంత భాగం అనాథ పిల్లలకు, నిరుపేద కుటుంబాలకు, అభాగ్యులకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ సేవా చేపట్టడం జరిగిందన్నారు. జీవితంలో ఎన్ని ఆస్తులు, డబ్బులు సంపాదించిన కలగని సంతృప్తి పేదవారికి ఆపదలో ఉన్న వారితో ఆదుకొని సేవ చేస్తే వారి ముఖంలో కనిపించే చిరునవ్వు ఎంతో సంతృప్తిని కలిగిస్తోందన్నారు. చాలామంది ఉత్సవాల పేరుతో అనవసర కార్యక్రమాలకు వేలకు వేలు డబ్బులు ఖర్చు చేశారని ఆపదలో ఉన్న నిరుపేదలకు సహాయం చేయడానికి ముందుకు రాలేకపోతున్నారన్ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్టులు ఉషనగళ్ళ నర్సింలు,మన్నే గణేష్, అంగన్వాడి టీచర్ జనత భాయి, గ్రామస్తులు కొత్తపల్లి స్వామి, కనకయ్య, స్వామి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న రామకోటి రామరాజు దంపతులు

**రాయపోల్ మే 13 ప్రజా జ్యోతి:** ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నో చిత్రాలను చిత్రించి ఓటర్లకు సందేశాన్ని అందించిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కలారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు సోమవారం నాడు ఓటు హక్కును వినియోగించుకొన్నారు. ప్రతిక్కరు ఓటు విలువ తెలుసుకోవాలన్నారు తెలిపారు.

# ప్రశాంతంగా పోలింగ్

- సామాన్యుడిలా ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు
- క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పగడ్బందీగా చర్యలు
- జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి : హవేలీ ఘన్పూర్ మండలం ఔరంగాబాద్ పోలింగ్ కేంద్రంలో సతీ సమేతంగా సామాన్యుడిలా ప్రజలలో మమేకమై జిల్లా కలెక్టర్ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ఓటర్లు అందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనీ జిల్లా కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిరాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం పోలింగ్ డే సందర్భంగా మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండల్ ఔరంగాబాద్ ప్రాథమిక పాఠశాల 211 పోలింగ్ కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ సతీ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు తన సందేశాన్ని తెలియజేస్తూ ఓటు హక్కు మాత్రమే కాదని బాధ్యతగా ప్రతి ఓటరు వినియోగించుకోవాలని కోరారు.పార్లమెంట్ కాన్స్టెన్సీ పరిధిలో పోలింగ్ ప్రశాంతమైన వాతావరణంలో జరుగుతుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పగడ్బందీగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఈరోజు సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని 6 గంటల వరకు పోలింగ్ కేంద్రం లోపలి ఉన్నవారికి టోకెన్లు అందించడం జరుగుతుందని వారు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు అని వివరించారు.వాతావరణం ప్రశాంతంగా ఉందని ఎండ వేడిమి కూడా లేదని సెలవు రోజు అని ఎవరూ కూడా ఇంట్లో ఉండకుండా తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం, అత్యవసర పరిస్థితులలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రజలకు అందించడం వాటిపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఉదయం ఏడు గంటలకు 9 గంటల వరకు 10. 99% శాతంగా నమోదు అయిందని, మన ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తాసిల్దార్ నారాయణ సంబంధిత పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఓటు వేసిన వంద సంవత్సరాల వృద్దురాలు

**యువత మేలుకో ఓటు విలువ తెలుసుకో**
**అల్లాదుర్గం మండలంలో 74% పోలింగ్**

**అల్లాదుర్గం మే 13 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం పార్లమెంట్ ఎన్నికలు సోమవారం అల్లాదుర్గం మండలంలో ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలో 23 వేల 446 ఓట్లు ఉండగా 17 549 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ శాతం 74. 91% ఓట్లు పోలయ్యాయి. ఉదయం నుండి ఓటర్లు ఓట్లు వేయడానికి బారులు తీరారు. వెంకట్రావు పేటలో 100 సంవత్సరాల శత వృద్ధురాలు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు. సందర్భంగా మాజీ జెడ్పిటిసి మమతా బ్రహ్మం, అల్లాదుర్గంలో ఓటు వేశారు. అలాగే జెడ్పిటిసి సౌందర్య, రైల్వే బోర్డు సభ్యులు కాశీనాథ్ చేవెళ్ల గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, సిఐ రేణుక ఆధ్వర్యంలో గట్టి పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత..!

*** టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్,డాక్టర్ తనుగుల జితేందర్ రావు**




**అల్లాదుర్గం మే 13 (ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో అవసరం అని టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్,డాక్టర్ తనుగుల జితేందర్ రావు అన్నారు.లోక్ సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం హనుమకొండ జిల్లాలోని సుబేదార్ ఆర్ట్స్ & సైన్స్ కళాశాలలో వారు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా జితేందర్ రావు గారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు తక్షణ బాధ్యతగా భావించి ఓటు వేయాలని సూచించారు.చాలామంది నిర్లక్ష్యంగా ఓటు హక్కు వినియోగానికి దూరంగా ఉంటున్నారని వారు వేసే ఓటు భావితరాల భవిష్యత్తుకు పూల బాటలు వేసే వేసలు బాటు ఉంటుందని అన్నారు.ఐదు సంవత్సరాలు భారతదేశాన్ని పాలించే నేతలను ఎన్నుకునే సామాజిక బాధ్యత ప్రతి ఒక్క భారత పౌరునిపై ఉందని ఆయన అన్నారు. రాష్ట్రంలోనే కాకుండా యావత్ దేశ ప్రజలు ఓటు హక్కును వినియోగించుకొని సరైన నేతను ఎన్నుకుంటే దేశ భవిష్యత్తుకు సక్రమబాట వేసిన వారవుతారని అన్నారు.నేటితరం ఓటు హక్కు వినియోగం విషయంలో సరైన ఆలోచన ధోరణితో లేకపోవడం వల్ల పోలింగ్ శాతం గణనీయంగా తగ్గిపోయి అర్హత లేనివారు నేతలై దేశ ప్రగతిని భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. కనుక ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అంతేకాకుండా ఓటు హక్కు విలువను సాటి, తోటి వారికి తెలియజేయాలని కోరారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 13** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం నర్సాపూర్ తాజా మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి సతీమణి సుజాత తో కలిసి తన స్వగ్రామమైన కౌడిపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి ఓటు వజ్రాయుధమని ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ఓటర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి కాలేరు మంజుల శివాంజనేయులు, మాజీ ఎంపీపీ చిలుముల పద్మ నరసింహారెడ్డి ,పిఎసిఎస్ సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి, జిల్లా యూత్ నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కౌడ శ్రీనివాస్ గుప్తా, కౌడిపల్లి మండల శాఖ అధ్యక్షులు మటూరి కౌడిపల్లి మాజీ ఉపసర్పంచ్ చంద్రం శ్రీనివాస్ గౌడ్ ాయకులు, తిరుమలేష్ వెంకటేష్ గుప్తా, వెంకటేశ్వరరావు మోతిలాల్ గౌడ్ చంద్రం మక్బూల్ ,రాములు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు



ప్రజా జ్యోతి, సిద్దిపేట, కుకునూరు పల్లి :సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి మండల వ్యాప్తంగా సోమవారం పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల దాహార్తిని తీర్చడానికి అధికారులు చల్లని నీటిని ఏర్పాటు చేశారు. వికలాంగులకోసం వీల్ చైర్ అందుబాటులో ఉంచారు. పోలింగ్ కేంద్రాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు.వికలాంగులకు వాహన సదుపాయాలు కుకునూరుపల్లి మండలం చిన్న కిష్టాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పచ్చి మట్ల లక్ష్మన్ రాజులు, గ్రామ మాజీ సర్పంచ్ కర్రోల్ల కనకయ్య, ఉపసర్పంచ్ రాజిరెడ్డి పలువురు తో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్కరు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకొవాలని తెలిపారు. ఎన్నికలలో భాగంగా గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు వాహన సదుపాయాలు కల్పించారు.

## మోడల్ పోలింగ్ స్టేషన్ ను పరిశీలించిన కలెక్టర్



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** సిద్దిపేట జిల్లా కొండపాక మండల వ్యాప్తంగా సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. కొండపాక మండలంలో మేజర్ గ్రామ పంచాయతీ దుద్దెడలో 83 శాతం ఓటింగ్ నమోదవగా, కొండపాకలో 83.4 , సిరిసినగండ్ల 80.5 శాతం, అంకిరెడ్డిపల్లిలో 86 శాతం, గిరాయిపల్లిలో 87.25 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దుద్దెడ గ్రామంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ మను చౌదరి, సిపి అనురాధతో కలిసి పరిశీలించారు. ఓటింగ్ కు దూరంగా ఉండే వారిని ఓటు వేసేలా చేయడానికి మోడల్ పోలింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ సరళిని పరిశీలించి పోలింగ్ సెంటర్లో ఏర్పాటు చేసిన సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పోలింగ్ స్టేషన్ ఆవరణలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లతో మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మండల వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్

- స్వగ్రామలలో ఓటు వినియోగించుకున్న,,,,, ఎమ్మెల్యే సున్నిత లక్ష్మిరెడ్డి,
- జడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్,
- జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,
- ఎంపీపీ కల్లూరు హరికృష్ణ,



**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండల వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది,శివంపేట మండలంలో 55 పోలింగ్ బూతులకు గాను సుమారు 32830 ఓటర్లు ఉన్నారు,ఉదయం నుండి ప్రశాంతమైన వాతావరణంతో పోలింగ్ ప్రక్రియ జరిగింది,ఎమ్మెల్యే సునీత లక్ష్మిరెడ్డి తన స్వగ్రామమైన గోమారంలో కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు,అలాగే జెడ్పి కోఆప్షన్ మెంబర్ మన్సూర్, జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, ఎంపీపీ కల్లూరు హరికృష్ణ వారి సొంత గ్రామాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివంపేట మండల ఓటర్లు అందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనీ అన్నారు, ఓటు హక్కు మాత్రమే కాదని బాధ్యతగా ప్రతి ఓటరు వినియోగించుకోవాలని కోరారు.వాతావరణం ప్రశాంతంగా ఉందని ఎండ వేడిమి కూడా లేదని సెలవు రోజు అని ఎవరూ కూడా ఇంట్లో ఉండకుండా తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం,అత్యవసర పరిస్థితులలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రజలకు ప్రజలకు అందించడం కోసం అధికారులు తగు ఏర్పాట్లు చేశారు అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు,మన ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరారు.



## ఓటు వజ్రాయుధం

యాలాల్, మే 13, ప్రజాజ్యోతి
చేవెళ్ల గడ్డపై భాజపా జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న భాజపాకు ప్రజలు నుండి విశేష స్పందన లభిస్తుందని ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. సోమవారం యాలాల మండల కేంద్రంలో తన ఓటు హక్కు వినియోగించుకుని అనంతరం వారు మాట్లాడుతూ... చేవెళ్ల



బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీ సాధించి ఘనవిజయం సాధిస్తారని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 17 స్థానాల్లో మరో 12 స్థానాలను బిజెపి కైవసం చేసుకోబోతుందన్నారు. యాలాల మండలం బిజెపి పార్టీకి కంచుకోటగా మారిందన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. చేవెళ్ల గడ్డ బిజెపి అడ్డ అంటూ యువత చేసిన నిరంతరం పోరాటానికి ప్రతిఫలంగా భారీ విజయం చేకూరబోతుందన్నారు. ప్రశాంతంగా ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్, సుధాకర్, సాయి తదితరులున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

పరిగి, మే 13: (ప్రజా జ్యోతి)



పరిగి నియోజకవర్గంలోని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వివిధ గ్రామాల్లో పోలింగ్ బూతులను మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పరిశీలించారు. ఓటింగ్ సరళిని అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్ కు కొరకు వచ్చిన వృద్ధుకు ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మాజీ ఎయంసి ఛైర్మన్ సురేందర్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, అన్వర్ సెట్, కౌన్సిలర్లు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే..

పరిగి, మే 13: (ప్రజా జ్యోతి)
దోమ మండలం శివారెడ్డి పల్లి గ్రామంలో సోమవారం డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని



పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే..

పరిగి, మే 13: (ప్రజా జ్యోతి)
పరిగి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వారి సతీమణి కొప్పుల ప్రతిమ రెడ్డి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి సతీమణి గిరిజమ్మ వారి కుటుంబంతో కలిసి ఓటు హక్కును



వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

దోమ మే 13 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎలాంటి గొడవలు లేకుండా ఈవియం ల మొరాయింపు లేకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.అసెంబ్లీ ఎన్నికల తో పోల్చుకుంటే ఓటింగ్ శాతం కొంత తక్కువ గా నమోదైంది.మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ఉన్న మూడు బూతుల ఓటర్ల సంఖ్య మొత్తం 3442 కు 2168 ఓట్లు పోలవడం జరిగింది అంటే దాదాపుగా 63 శాతం ఓటింగ్ నమోదైంది.ఈ ఓటింగ్ లో పురుషులు,మహిళలు దాదాపు సరిసమానంగా తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు.



## వందరోజుల పాలనకు రెఫరాండం-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### బిజెపి మునుపటి యూపీ పరిస్థితిని తెలంగాణలో తీసుకురావాలనుకుంటుంది
### దేశంలో మోడీ వ్యతిరేక వేవ్ నడుస్తోంది
### బిజెపి 336 సీట్లలో పోటీ చేస్తోంది మరి 400 సీట్లు ఎలా సాధ్యం!
### ఎవరు నామ్ దార్ .. ఎవరు కామ్ కాందార్
### కెసిఆర్ కేఏ పాల్ లాగా మాట్లాడుతున్నారు

కొడంగల్ మే 13 ప్రజా జ్యోతి న్యూస్ :
ఎన్నికలు మా వంద రోజుల పాలనకు రెఫరండమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.కొడంగల్ లో కుటుంబ సమేతంగా హాజరై ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత వారి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 39.5 శాతం ఓట్లు వచ్చాయి.. ఈ ఎన్నికల్లో అంతకు మించి వస్తాయన్నారు.బీజేపీ కూడా ఈ



ఎన్నికలు మోదీ పాలనకు రెఫరెండం అని చెబుతోంది..సెప్టెంబర్ 17, 2025తో మోదీ 75 ఏళ్లు నిండుతాయి.ఏజ్ లిమిట్ (వయోపరిమితి )అమలు చేస్తే, ఎవరు ప్రధాని అనేది బీజేపీ తేల్చుకోవాలి.దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం. మ్యాజిక్ ఫిగర్ రాకపోతే బీజేపీ, ఎన్డీఏ కు దేశంలో మద్దతు ఇవ్వడానికి ఎవరూ సిద్ధంగా లేరు. బీజేపీ 336 సీట్లలో మాత్రమే పోటీ చేస్తోంది.. 400 సీట్లు ఎట్లా సాధ్యం 13 ఏళ్లు సీఎంగా , 10ఏళ్లు పీఎంగా పని చేసిన మోదీ.. మన రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదు.. దేశంలో మతపరమైన రిజర్వేషన్లు లేవు. సామాజికంగా వెనుకబడిన వారికి మాత్రమే దేశంలో రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఏపీలో ఎన్డీఏ కూటమి ఎందుకు చెప్పడంలేదు. దేశ ప్రజలకు మోదీ మాయమాటలు చెబుతున్నారు. ఇండియా కూటమి పేరుతో మేం ప్రజలను ఓట్లు అడుగుతోంటే... మోదీ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోంది. ఎవరు నామ్ దార్.ఎవరు కామ్ దార్ దీన్నిబట్టి తెలుస్తోంది ఎవరు అట్టడుగు వర్గాల ప్రజల కోసం పని చేస్తున్నారో చర్చకు సిద్ధం. దేశంలో మోదీ వ్యతిరేక వేవ్ నడుస్తోంది. మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడినా చర్యలు లేవు. నవనీత్ కౌర్ 15సెకన్ల కామెంట్స్ పై చర్యలు లేవు.బీజేపీ నేతలపై ఎంహెచ్ఏ కంప్లైంట్ చేయదు. కానీ ఒక వీడియో వైరల్ కేసులో మాపై ఎంహెచ్ఏ రంగంలోకి దిగింది ఏజెన్సీలను బీజేపీ దుర్వినియోగం చేస్తుందనడానికి ఇది నిదర్శనం. బీజేపీ వాషింగ్ మెషిన్ లో చేరగానే కొందరు నాయకుల అవినీతి మరకలు తొలగిపోయాయా కాంగ్రెస్ కు ఆదాని, అంబానీ డబ్బులు ఇస్తున్నారన్న మోదీని ఒక్కటే అడుగుతున్నా. ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపి ఆదానీ,



అంబానీల ఆఫీసులపై, ఇళ్లల్లో సోదాలు నిర్వహించండి. మోదీ ఆరోపణలు నిజమైతే ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదు. రైతు బంధు ఎలా ఇచ్చామో.. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేసి తీరుతాం. రుణమాఫీ ఏమీ అసాధ్యమైన టాస్క్ కాదు. పార్లమెంట్ ఎన్నికలు మా వంద రోజుల పాలనకు రెఫరెండం. రాష్ట్రంలో శాంతిభద్రతలను దెబ్బతీసి పెట్టుబడులు గుజరాత్ కు తరలించుకుపోవాలని బీజేపీ కుట్ర చేస్తోంది. యూపీ పరిస్థితిని తెలంగాణలో తీసుకురావాలని ప్రయత్నిస్తోంది. కేసీఆర్ పై నాకు సానుభూతి ఉంది.మానసిక ఒత్తిడితో, నిరాశతో భావోద్వేగంతో ఆయన ప్రకటనలు చేస్తున్నారు. కేసీఆర్ కూడా కేఏ పాల్ లాగే మాట్లాడుతున్నారన్నారు. కార్యక్రమంలో పాలమూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి, పిసిసి కమిటీ మెంబర్ ఎండి యూసుఫ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు , కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ , మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి ,కోడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా , పిఎసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా, శ్రీరామ్ రెడ్డి, అడ్వకేట్ సుధాకర్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లు బిఆర్ఎస్ పక్షానే నిలిచారు నామ గెలుపు తథ్యం

### ఎమ్మెల్సీ తాత మధుసూదన్

తిరుమలాయపాలెం, మే 13, ప్రజా జ్యోతి :
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తన స్వగ్రామమైన తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామం లో ఓటు హక్కు వినియోగించుకున్న తాత మధుసూదన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ జరిగిన తీరును బట్టి ఓటర్లు బీఆర్ఎస్ పక్షానే నిలిచారని అన్నారు. నామ అత్యధిక



మెజార్టీతో గెలవబోతున్నట్లు స్పష్టంచేశారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటర్ల మనోభావాలు తెలుసుకున్నానని , ఓటర్లు బీఆర్ఎస్ పార్టీ పక్షానే నిలిచి కెసిఆర్ కు అండగా ఉన్నట్లు తెలుస్తోందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నామ అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. గతంలో టిఆర్ఎస్ చేసిన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు, పని చేసిన తీరు, రైతు బిడ్డ గా నామాను జిల్లా ఓటర్లు ఆదరించారని భావిస్తున్నానని చెప్పారు.కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అనుభవించిన ఖమ్మం జిల్లా ఓటర్లు టిఆర్ఎస్ కు ఓటు వేసి కేసీఆర్ కు అండగా నిలిచారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నామ నాగేశ్వరరావు రెండు సార్లు గెలిచి పార్లమెంట్ కు వెళ్లి ఎంపీగా ఎంతో అభివృద్ధి చేశాడని, జిల్లా సమస్యలు, రాష్ట్ర ప్రయోజనాల పైన కేంద్రాన్ని ప్రశ్నించి అనేక సమస్యలను పరిష్కరించారని చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు, విభజన సమస్యల పైన గళమెత్తి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాడని చెప్పారు ఈ జిల్లా రైతు బిడ్డ అయిన నామ నిత్యం జిల్లా ప్రజలతో ఉంటూ వారికి అండగా ఉండి వారితో మమేకమై ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకొని అండగా ఉంటాడు అని చెప్పారు.
గత ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు హామీలతో ప్రజల వంచించిన కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయం చవి చూడటం ఖాయమని తేలిపోయిందనిన తాత మధు స్పష్టం చేశారు. టిఆర్ఎస్ కి ఓటు వేసిన ఖమ్మం జిల్లా ఓటర్ల అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నామ పేర్కొన్నారు.అలాగే టిఆర్ఎస్ విజయం కోసం మొదటి నుంచి చివరి వరకు రేయింబవళ్లు తనకు అండగా నిలిచి క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పని చేసిన జిల్లా, మండల, గ్రామ, బూత్ స్థాయి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలుతెలియజేస్తున్నానని తాత మధు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం రూరల్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణు, తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కొండ బాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పులిగుజ్జు వెంకటేశ్వర్లు, తాతా రవీందర్, పరికపల్లి చంద్రశేఖర్, పసలాది ముత్తయ్య, చామకూరి శేఖర్, పులు గుజ్జు మహేష్, జక్కుల సురేష్, నాతి సత్యనారాయణ, దూదిమెట్ల శ్రీనివాస్, చామకూరి శరత్, చామకూరి కిరణ్, పూజ నరసింహారావు, మడి కంటి కృష్ణ, పులు గుజ్జు శ్రీను, పోలె బోయిన ఏడుకొండలు, ఉబ్బని కార్తీక్, పెరమాలపల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం, మహబూబాబద్ ఎంపీ స్థానాలు గెలుస్తున్నాం

-రాజ్యసభ సభ్యులు వద్దిరాజు ధీమా

ఖమ్మం ప్రతినిధి మే13 ప్రజా జ్యోతి.
18వ పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు స్థానాలకు జరిగిన ఎన్నికలలో ఖమ్మం ఎంపీగా నామ నాగేశ్వరరావు, మహబూబాబాద్ ఎంపీగా మాలోత్ కవిత బీఆర్ఎస్ ఎంపీలుగా విజయం సాధిస్తారని ఎంపీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం ఎన్ ఎస్ టి రోడ్ లోని డా.బీ అర్ అంబేద్కర్ కాలేజీ లోని పోలింగ్ బూత్ లో కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ... ఖమ్మం ఉమ్మడి జిల్లాతో పాటు మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే రెండు స్థానాల్లోనూ బీఆర్ఎస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించిన కేసీఆర్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకొని ఎన్నికల్లో టిఆర్ఎస్ కు మద్దతు పలకనున్నారని ఆయన అన్నారు. దేశంలోనే మరే రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలను అందించిన బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పకుండా మళ్లీ ప్రజా మద్దతుతో అధికారంలోకి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.

## జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిధి మే13 ప్రజాజ్యోతి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను పోలీసు కమిషనర్ సునీల్ దత్



సందర్శించారు. ఖమ్మం రూరల్ డివిజన్ పరిధిలోని యం.వి.పాలెం, తెల్దారుపల్లి, పిండిప్రోలు, కాచిరాజుగూడెం, ఖమ్మం నగరంలోని రమణగుట్ట, ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కాలేజ్, వైరా ,ఏన్కూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలపై పోలింగ్ అధికారులతో మాట్లాడారు. ఏవరికి ఇబ్బందులు లేకుండా వరుస క్రమంలో వెళ్లి ఓటును వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు. క్రమపద్ధతిలో పోలింగ్ బూత్ లోనికి ఓటర్లను అనుమతించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. అలాగే ఓటు వేసిన వారిని పోలింగ్ కేంద్రాలలో వేచి ఉ ండకుండా బయటకు పంపించాలన్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరంలోనే ఓటింగ్‌కు వచ్చేవారి వాహనాల పార్కింగ్ చేసుకునేలా, పోలింగ్ స్టేషన్లకు వచ్చిపోయే వారికి అంతరాయం కలగకుండా అన్నిచర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల బందోబస్తు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన లోక్ సభ ఎన్నికలు

-ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు

తాండూర్ మే 13 ప్రజా జ్యోతి :- లోక్ సభ సాధారణ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా తాండూరు పట్టణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, అలాగే ఎంపీపీలు, ఎంపిటిసిలు కౌన్సిలర్లు పిఎసిఎస్ చైర్మన్లు





ప్రజాప్రతినిధులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు మాట్లాడుతూ నేడు జరిగిన లోక్ సభ సాధారణ ఎన్నికలు ప్రశాంతవంతమైన వాతావరణంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఇంత ప్రశాంతంగా ఎన్నికలు జరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నడు లేని విధంగా ప్రజలు ఉదయం ఏడు గంటల నుండే వారి ఓటు హక్కును వినియోగించుకోవడానికి రావడం జరిగిందన్నారు. అలాగే దేశ వ్యాప్తంగా ప్రజలు మార్పు దిశగా అడుగులు వేస్తున్నారని ఇది కాంగ్రెస్ విజయానికి నాంది పలుకుతుంది అన్నారు. చేవెళ్ల పార్లమెంటు లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## సారు నా ఓటు ఎక్కడ ఉంది చెప్పండి

అధికారుల నిర్లక్ష్యం వల్లే ఓట్లు తార్మారవుతున్నాయి

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మే 13 :
వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో లోక్ సభ సాధారణ ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఆవంచనాలు జరగకుండా చౌడాపూర్ తాసిల్దార్ ప్రభులు పోలింగ్ బూతుల దగ్గర పరిశీలించి ఎలాంటి అవాంఛనాలు జరగకుండా చూడాలని ఎన్నికల అధికారులకు సూచించారు.అలాగే గ్రామంలో



కొంతమంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు 158 బూతులోకి వెళ్లగా అవాకైనా ఓటర్లు మీ యొక్క ఓటును మరొక్కరు ముందే ఓటు వేసి వెళ్లిపోయారని అధికారులు తెలిపారు. ఎన్ని జాగ్రత్తలు అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలా జరుగుతుందని ఓటర్లు ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే హైదరాబాద్ నుంచి సొంత గ్రామానికి ఓటు వేసి ఎందుకు వచ్చిన నగేష్ 158 పోలింగ్ బూత్ లో అధికారుల నిర్లక్ష్యం వలన ఎడమచేతి చూపుడు వేలుకు ఇంకు వృద్ధి ఈ.వీ.ఎం కు పాసింగ్ ఇవ్వకుండా నీ ఓటు పడిపోయింది అని బయటకు పంపించారు.నాగేష్ అధికారులను నా ఓటు పడలేదు సౌండ్ కూడా రాలేదు అని చెప్పిన బయటకు పంపించారని చెప్పడంతో కాసేపటి తరువాత అధికారులు మళ్లీ పోలింగ్ బూత్ లోకి పిలిపించి కాసేపటి తర్వాత నాగేష్ కు ఓటు హక్కు కల్పించారు.నేను నా ఓటు కోసం హైదరాబాదు నుంచి నా పని వదులుకొని వచ్చి నా ఓటుని కోల్పోతుంటిని అని అధికారులపై మండిపడ్డారు.

## తాండూర్ లో ప్రశాంతంగా ముగిసిన లోక్ సభ ఎన్నికలు

-67.30 శాతం పోలింగ్ నమోదు
-వివరాలు వెల్లడించిన ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి, తాండూర్ ఆర్డిఓ శ్రీనివాసరావు

తాండూర్ మే 13 ప్రజా జ్యోతి :
తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 277 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి, తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ లోని తాండూర్,



మున్సిపల్ పరిధిలో తో పాటు పెద్దేముల్, బషీరాబాద్,యలాల్, కోటపల్లి మండలాల పరిధిలోగల అన్ని పోలింగ్ స్టేషన్ల లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ లో గల మొత్తం ఓటర్లు 2లక్షల 43 వేల 192 కాగా ఒక లక్ష 63 వేల 769 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. పురుషులు 81వేల 248 మంది మహిళలు 82 వేల 518 కాగా 3 థర్డ్ జెండర్ కు చెందినవారు ఓటు హక్కును వినియోగించినట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుండి రాత్రి 6 గంటల వరకు 67.30 శాతం ఓటు నమోదు అయినట్లు వెల్లడించారు. అలాగే తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి నేతృత్వంలో అన్ని పోలింగ్ స్టేషన్లో వద్ద భద్రత సిబ్బందిని ఏర్పాటు చేయడంతో ఈ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగలేదు అన్నారు.

## భారీ మెజారిటీతో కాంగ్రెస్ గెలవబోతోంది

జూలూరుపాడు , మే 13 , ప్రజాజ్యోతి

జూలూరుపాడు మండలం లోని వివిధ పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ పరిశీలించారు. మండల పరిధిలోని జూలూరుపాడు , వెంగన్నపాలెం, కాకర్ల నర్సాపురం ,తోపాటు వివిధ పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ,స్థానిక కార్యకర్తలతో మాటామంతి లో గ్రామంలోని ప్రతి



ఓటర్ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించే ఎన్నికల కేంద్రాలకు తరలించాలి కోరారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యధిక శాతం ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువత సైతం హస్తానికి మద్దతు పలుకుతున్నారని తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి భారీ మెజార్టీతో కైవసం చేసుకోబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి , ఎంపీటీసీ మధుసూదన్ రావు, నవీనేని పుల్లారావు, మున్నా రంగారావు, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు , మోదుగు రామకృష్ణ, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తమ ఓటు హక్కు ను వినియోగించుకున్న జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత దంపతులు

బూర్గంపహాడ్, మే 13, ప్రజాజ్యోతి:

బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో గల 221 బూత్ నెంబర్ లో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా తమ ఓటు హక్కును బూర్గంపాడు మండల జడ్పిటిసి శ్రీమతి కామిరెడ్డి శ్రీలత రామ కొండారెడ్డి దంపతులు సోమవారం



నాడు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిపుష్టంగా వర్ధిల్లాలి అంటే ఓటు హక్కు ను సద్వినియోగం చేయడం ప్రజలందరి కనీస కర్తవ్యం అని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ మహోన్నతమైనది ఓటును సద్వినియోగ పరుచుకొని పౌరులుగా తమ బాధ్యతను నిర్వర్తించాల్సిన అవసరం అనివార్యమైనది అన్నారు ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోతిరెడ్డి గోవింద్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ మేడగం రామిరెడ్డి, మాజీ వార్డ్ నెంబర్ పాలం దివాకర్ రెడ్డి, స్థానిక గ్రామస్తులు నల్లమోతు కృష్ణయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజ్జం శ్రీకాంత్ రెడ్డి యారం పున్నారెడ్డి ఉమ్మల రెడ్డి బాల శేఖర్ రెడ్డి దగ్గు శ్రీనివాస్ రెడ్డి దగ్గు రాజశేఖర్ రెడ్డి ఆవుల నాగార్జున రెడ్డి ఆవుల పవన్ కుమార్ రెడ్డి లోకి రెడ్డి వెంకట స్వాత్విక్ రెడ్డి (బన్ను) సోము నీరజ్ రెడ్డి పేరం సంజీవరెడ్డి చగర్ల మూడి జగదీష్ పలువురు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏఎస్పీ

భద్రాచలం, మే 13, ప్రజాజ్యోతి

భద్రాచలం సబ్ డివిజన్లోని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ సందర్శించారు. ఎప్పటికప్పుడు అక్కడ భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తూ



పోలింగ్ సరళి గురించి అధికారులను అడిగి తెలుసుకోవడం జరుగుతుంది. చర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, చర్ల మండలం దోసిల్లపల్లి పోలింగ్ బూత్ ల వద్ద బందోబస్త్ ను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనలతో భద్రత బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని ఏఎస్పీ ఈ సందర్భంగా తెలియజేసారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలంతా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు నిర్భయంగా పాల్గొంటున్నారని తెలిపారు. చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరుగుతుందని వెల్లడించారు.

## పోలింగ్ కేంద్రాల సరళిని పరిశీలించిన కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి రామ సహాయం రఘు రామిరెడ్డి

సత్తుపల్లి మే 13 ప్రజా జ్యోతి ఆర్. సి:

పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి అయిన రామ సహాయం రఘురామిరెడ్డి సోమవారం సత్తుపల్లి పట్టణంలో ఎన్నికల సరళిని పరిశీలించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ మంచిగా జరుగుతుంది ఎక్కువ అవకాశాలు కాంగ్రెస్ పార్టీ కి ఉన్నాయి అని ఆనందం వ్యక్తం చేశారు. ఆయన వెంట నియోజకవర్గ పార్లమెంట్ కోఆర్డినేటర్ చల్లగుండ్ల నరసింహారావు తోట సుజల కమల్ భాష గ్రాండ్ మౌలాలి మందపాటి రవీందర్ రెడ్డి గోపాల్ రావు సాలి పవన్ టోపీ శ్రీను గోలి శ్రీనివాస్ రెడ్డి ఐ శ్రీను తదితరులున్నారు.



## ప్రశాంత వాతావరణంలో ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

బూర్గంపహాడ్, మే 13, ప్రజాజ్యోతి:

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బూర్గంపాడు మండలంలోని 57 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి . మండల వ్యాప్తంగా మొత్తం 49813 మంది ఓటర్లు కు గాను మహిళలు పురుషులతో కలిపి 30809 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు మండల వ్యాప్తంగా 61.85 శాతం నమోదు అయింది . కాగా అత్యధిక పోలింగ్ శాతం 241 పోలింగ్ కేంద్రంలో 88.07 శాతం నమోదు కాగా అత్యాల్పంగా 200 పోలింగ్ కేంద్రం వద్ద 21. 79 శాతం నమోదయింది .ఉదయం7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేసేందుకు సమయం ఉండడంతో నాలుగు గంటల తరువాత పలు పోలింగ్ కేంద్రాల్లో పదుల సంఖ్యలో ఓటర్లు వేచి ఉన్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో నాలుగు గంటల సమయం ముగిసిన తర్వాత ఓటర్లు ఓటు వేసేందుకు రావడంతో అధికారులు సమయం అయిపోయినది అని చెప్పడంతో చాలామంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోకుండానే వెనుతిరిగి వెళ్లిపోయారు. నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో పోలింగ్ సమయం అయిపోయిన తర్వాత ఓటర్లు రావడంతో అధికారులు వారిని లోపలికి అనుమతించలేదు. ప్రొసీడింగ్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాల్లో పిఓపిఓ తోపాటు ముగ్గురు ఓపివోలు సిబ్బంది పాల్గొన్నారు .వికలాంగులకు, వృద్ధులకు వీల్ చైర్లు సహాయంతో తరలించారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉండటంతో . జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై సుమన్ అదనపు ఎస్సై నాగబిక్షం ల ఆధ్వర్యంలో ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదన బలగాలను



ఏర్పాటు చేయడంతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. మండల కేంద్రంలో ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఇరు వర్గాల మధ్య స్వల్ప గర్షణ చోటుచేసుకుంది పోలీసులు కలగజేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది .144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఉదయం నుంచి అక్కడక్కడ చిన్నచిన్న సంఘటనలు జరిగినప్పటికీ మండల వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్ లో ఓటర్లు పాల్గొన్నారు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## ఏజెన్సీలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

భద్రాచలం, మే 13, ప్రజా జ్యోతి.

రాష్ట్రంలో మావోయిస్టు ప్రాంతమైన భద్రాచలం ఏజెన్సిలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినవి. ఈ ఎన్నికలలో ఎటువంటి



అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో బాగంగా పోలీసులు సీసీ కెమెరాల ద్వారా డేగ కళ్లతో పర్యవేక్షిస్తూ, సుమరు 5 కిలోమీటర్ల వరకు మావోయిస్టుల కధలికలను వీక్షించగల బయోనక్లర్లను ఉపయోగించటమే గాక ,పారామిలాటిరి బలగాలను భారీ యెత్తున మోహరింప జేసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసాయ్. తెలంగాణ చత్తీష్గడ్ సరిహద్దు దండకారణ్యంలో మావోయిస్టుల మరియు కేంద్రబలగాల భీకర యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అటవీప్రాంతంలోని కాలినడక దారితో పాటు ప్రతి రహదారిని, కల్వర్టులను క్షుణ్ణంగా బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టారు. ఏజెన్సీలో ఎక్కడికక్కడ వాహనాలు తనిఖీ చేస్తూ పోలీసులు వ్యూహాత్మకంగా పటిష్ట బందోబస్త్ నిర్వహించారు. భద్రాచలం డివిజన్లోని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో అత్యంత సమస్యాత్మక కేంద్రాలను పోలీసులు ముందుగానే ఆధీనంలోకి తీసుకుని సరిహద్దుల్లో కుంభింగ్ నిర్వహించారు. దండకారణ్యంలో జరుగుతున్న మావోయిస్టుల



అలజడి కారణంగా ఎన్నికల నేపద్యంలో మావోయిస్టులు విధ్వంసాలకు పాల్పడుతారనే నిఘా వర్గాల సమాచారంతో అత్యంత మావోయిస్ట్ ప్రాబల్య ప్రాంతమైన ఉంజుపల్లి, తిప్పాపురం, పెద్దమిడిసిలరు, చిన్నమిడిసిలేరు పోలింగ్ కేంద్రాల వద్ద సిఆర్పిఎఫ్ బలగాలు మోహరించడంతో పాటు సమీప అడవుల్లో గ్రేహౌండ్స్ బలగాలు జల్లెడ పట్టదాటం తో సమశ్యాత్మక పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగింది. అత్యంత మావోయిస్టు ప్రభావిత గ్రామాలలో అవంచనీయ సంఘటనలు జరగకుండా భద్రాచలం ఎ ఎస్ పి పారితోజ్ పంకజ్ ఆధ్వర్యం లో ప్రత్యేక పర్యవేక్షణ చెపట్టడంథో ప్రశాంతంగా ఎన్నికలు ముగిసి ,ఎన్నికల సమగ్రిని పోలీసుల భద్రతతో జిల్లా కేంద్రాలకు తరలించటంథో..పోలీసులు ,అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## పోలింగ్ కేంద్రాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల

కొత్తగూడెం క్రైమ్, మే 13, ప్రజాజ్యోతి

జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొనసాగుటకు కాను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సోమవారం ఉ



దయం 7 గంటల నుండి పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా పరిశీలన చేశారు. కొత్తగూడెం నియోజకవర్గం వర్గ పరిధిలో జరుగుతున్న పోలింగ్ సరళిని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలం చేతకొండ మహిళా పోలింగ్ స్టేషన్ ను సందర్శించి అక్కడ ఏర్పాట్లును పరిశీలించారు. సింగరేణి ఉమెన్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు అనుమతి లేదని నిశితంగా పరిశీలించి పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని అధికారులకు సూచించారు. అనంతరం పాల్వంచ మండలం లోని సిల్ క్యాంపస్, నవభారత్ ఎదురుగా72వ పోలింగ్ కేంద్రంలోకలెక్టర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అక్కడ ఓటర్లు ఏర్పాటు చేసిన ఏర్పాట్లపై అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అనంతరం పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన స్వీప్ సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటో దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధిగా అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఏదైనా సమస్య తలెత్తినట్లయితే వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జగన్నాధపురం లో ల ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సందర్శించారు. అక్కడ దివ్యాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి ఏర్పాటు చేసిన వాహనాలను పరిశీలించారు. ఈ పర్యటన లో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పోలింగ్ ప్రశాంతం

ముదిగొండ మే13(ప్రజా జ్యోతి)

ఖమ్మం పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ మండలంలో సోమవారం ప్రశాంతంగా కొనసాగింది. పోలింగ్ ప్రారంభ దశలో వనంవారికిష్టాపురం ఈవీఎం మొరాయించగా, సరిచేసిన అనంతరం ఓటర్లు ఓట్లు వేశారు. ఉదయం మందకోడిగా కొనసాగిన పోలింగ్ సరళి మధ్యాహ్నము నుండి ఊపు అందుకుంది. ముదిగొండ పోలింగ్ కేంద్రాన్ని ట్రైనీ ఐపీఎస్ అధికారి అవినాష్ కుమార్ సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. వల్లభి, పెద్దమండవ గ్రామాల్లో సిసిఎస్ ఏసిపి భోజరాజు సందర్శించి పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పర్యవేక్షించారు. గోకినేపల్లి పోలింగ్ కేంద్రాన్ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. బాణాపురం గ్రామంలో 105 సంవత్సరాలు ఉన్న శతాధిక వృద్ధురాలు నాగమ్మ అనే





మహిళను, పోలింగ్ కేంద్రానికి తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు కుటుంబ సభ్యులు తీసుకురాగా, వీల్ చైర్ లో ఓటు వేసేందుకు తీసుకెళ్తుండగా, స్వల్ప గాయాలు కాగా, ఏఎన్ఎంలు ప్రథమ చికిత్స చేశారు. అనంతరం ఆమె ఓటు హక్కును వినియోగించుకుంది. పార్లమెంటు ఎన్నికల పోలింగ్ మండలంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా కొనసాగిందని ఎస్ఐ గజ్జెల నరేష్ తెలిపారు.

## రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి అధికారం చేపట్టడం ఖాయం: ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా, మే 13 ( ప్రజా జ్యోతి ): ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రం బాలుర ఉన్నత పాఠశాలలో 201 మోడల్ పోలింగ్ కేంద్రం లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ దంపతులు మరో పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామదాసు నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. ఖమ్మం ఎంపీగా రామ సహాయం రఘురామిరెడ్డి గెలుపు ఖాయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీ పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులయ్యారని తెలిపారు.



## వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆర్టీసీ, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

కల్లూరు మే 13(ప్రజా జ్యోతి):

రఘునాథ గూడెం గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్, పాత్రికేయులుగా పని చేస్తున్న జానపాటి.రోజ్ వేణు-సావిత్రిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి కుమార్తెలు (సుష్మ , ఎం బి బి ఎస్ మొదటి,ద్వితీయ సంవత్సరంలలో ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణురాలు,దీప్తి,ఎం కామ్) ల సౌజన్యంతో సోమవారం కల్లూరు బస్టాండులో ప్రయాణికులకు,ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. 60 రోజులు మజ్జిగ పంపిణీ కార్యక్రమం లో భాగంగా 42వ రోజు ఉచితంగా మజ్జిగ



పంపిణీ చేయడం పట్ల ప్రయాణికులు,టీం సత్తుపల్లి తరపున కల్లూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల తరపున రోజ్ వేణు - సావిత్రి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో ఆనందంగా సంతోషకరంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి కుమార్తెలు సుష్మ,దీప్తి లు మరెన్నో ఉన్నత చదువులు చదివి ఉన్నతమైన స్థానంలో ఉంటూ మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని, వారికి వారి కుటుంబ సభ్యులకు అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆనందరావు,నాగరాజు,ఆదూ రి ప్రభాకర్,జానపాటి శృతి కీర్తి జస్వంత్ నల్లగట్ల అన్విక్ , ప్రయాణికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మా రైళ్లను మాకు నడపండి

**మాహాత్మ గాంధీ విగ్రహం వద్ద వినూత్న నిరసన.**

కారేపల్లి, మే 13, ప్రజా జ్యోతి:

డోర్నకల్ జంక్షన్ నుండి భద్రాచలం రోడ్డు రైల్వే లైనులో కరోనాకు ముందు నడిచిన అన్ని రైళ్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి సోమవారం కారేపల్లి లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద రైల్వే అధికారులను,ప్రజాప్రతిని దులను అభ్యర్థించారు.



కరోనా సమయంలో రద్దు చేసిన రైళ్లన్నింటిని రైల్వే అధికారులు పునరుద్ధరించకపోవడమే గాక, పునరుద్ధరించిన ఒకటి,రెండు రైళ్లకు కూడా కారేపల్లి రైల్వే జంక్షన్ లైన్ లోని అన్ని స్టేషన్లలో హాల్టింగ్ ఇవ్వలేదు. దీనితో రైల్వే లైన్ లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రైల్వే అధికారులు పట్టించుకోలేదు. ఈ విషయమై అధికారులకు, ఎంపీలకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మా జంక్షన్-మా మేనిఫెస్టో పేరుతో ఖమ్మం పార్లమెంటు స్థానానికి పోటీ చేసే అన్ని పార్టీల అభ్యర్థులకు సురేందర్ రెడ్డి వినతిపత్రం అందించారు. అంతేకాదు సోమవారం పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ఈ ఎన్నికలలో గెలిచిన పార్లమెంట్ అభ్యర్థి రైళ్లను పునరుద్ధరించేందుకు కృషి చేయాలని కోరుతూ కారేపల్లి లోని మహాత్మా గాంధీ విగ్రహం ముందు మా జంక్షన్-మా మేనిఫెస్టో బ్యానర్ పెట్టి మా రైళ్ళను మాకు నడిపించాలని, ఈ రైల్వే లైన్ లో నడిచే అన్ని రైళ్ళకు ఈ రైల్వే లైన్ లోని అన్ని స్టేషన్లలో హాల్టింగ్ ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## సింగరేణి మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**75 శాతం పైగా పోలింగ్.**

**ఉదయాన్నే బారులు తీరిన ఓటర్లు.**

కారేపల్లి, మే13, ప్రజా జ్యోతి:

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సింగరేణి మండలం లో సుమారు 75 శాతం పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం మండల వ్యాప్తంగా 41 గ్రామపంచాయతీల్లో 61 పోలింగ్



కేంద్రాల ద్వారా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రారంభమైన దగ్గర్నుంచి ఉదయం ఏడు గంటల నుంచి 9 గంటల వరకు మందకోడిగా సాగుతూ 15% పోలింగ్ శాతం నమోదు కాగా క్రమేపీ పోలింగ్ శాతం పెరుగుతూ 11 గంటలకు 35% పోలింగ్ నమోదు కాగా మధ్యాహ్నంఒంటిగంటకు 53.85% సాయంత్రం ఐదు గంటలకు 75 పైగా పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది ఆదివారం సాయం రాత్రి సమయంలో భారీ వర్షం కురవడంతో పోలింగ్ కేంద్రాల వద్ద బురదమయమై ప్రజలకు కొంత ఇబ్బందులు కలిగాయి. కాగా ఉదయం వేళ వాతావరణం చల్లగా ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సుమారు 40% పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కారేపల్లి సిఐ, బి. తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్. రాజారాం పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు బందోబస్తు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, మండల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## కాంగ్రెస్ దే విజయం..

**భారీ మెజారిటీతో గెలవబోతున్న రఘురామరెడ్డి.**

**ముత్యాల సురేష్.**

కారేపల్లి , మే13, ప్రజా జ్యోతి:

ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో మండల ప్రజలు కాంగ్రెస్ను ఆదరించారని పిఎస్ఆర్ యూత్ మండల నాయకులు ముత్యాల సురేష్ అన్నారు.



సోమవారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ వందరోజుల పాలనను చూసి ప్రజలందరూ కాంగ్రెస్కు ఓటేసేందుకు తహతహలాడారు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీలలో ఇప్పటికే ఐదు హామీలు పూర్తి చేయడంతో రాష్ట్రంలో ప్రజాదరణ పెరిగిందన్నారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వైపు ప్రజలు చూశారని తెలంగాణ, కర్ణాటక ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్కు అనుకూలంగా వచ్చాయన్నారు. ఖమ్మం పార్లమెంట్లో సైతం రఘురామిరెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని అన్నారు.

## ఓటు ఒక హక్కే కాదు ఆయుధం కూడా ప్రతి ఓటర్ తమ ఓటును సద్వినియోగం చేసుకోండి

### సలోజిపల్లి మస్జిద్ ఈ ఖాద్రీయా కమిటీ సదర్ మహమ్మద్ శబొద్దీన్

టెక్మాల్

సాలోజిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో సలోజిపల్లి మస్జిద్ ఈ ఖాద్రీయా కమిటీ సదర్ మహమ్మద్ శబొద్దీన్ తన కుటుంబంతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలందరూ ఏకమై ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా ప్రతి ఓటర్ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు.

## పలు రాష్ట్రాల్లో నాలుగో విడత

# పోలింగ్

ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల నాలుగో విడత పోలింగ్ సందర్భంగా పశ్చిమబెంగాల్ లో భారీగా పోలింగ్ నమోదైనప్పటికీ పలు చోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. బర్దమాన్-దుర్గాపూర్ లోక్‌సభ



నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటుచేసుకోగా, కల్నా గేట్‌లో బీజేపీ అభ్యర్థి దిలీప్ ఘోష్ కాన్వాయ్‌పై రాళ్ల దాడి జరిగింది. ఈ దాడిలో పలు కార్లు ధ్వంసమయ్యాయి. పలు పిర్యాదులు రావడంతో పోలింగ్ కేంద్రానికి దిలీప్ ఘోష్ వెళుండగా ఈ దాడి జరిగినట్టు చెబుతున్నారు. తృణమూల్ కాంగ్రెస్ మద్దతుదారులు ఆయన కారుని అడ్డుకుని, నిరసన తెలిపారు. 'గో బ్యాక్' అంటూ నినాదాలు తెలిపారు. బీజేపీ నేత కాన్వాయ్‌పై రాళ్లు విసరడంతో కొన్ని వాహనాలు సైతం దెబ్బతిన్నాయి. అల్లరిమూకను అదుపు చేసేందుకు పారామిలటరీ సిబ్బంది ప్రయత్నించగా, కొందరు వ్యక్తులు ఘోష్ కారుపై రాళ్లు రువ్వారు. ఈ దాడిలో ఘోష్ సెక్యూరిటీ సిబ్బంది ఒకరు గాయపడ్డారు. ఆయన వెంటనే పక్కనే ఉన్న ఓ మీడియా వాహనంలోకి చేరుకుని దాడి నుంచి బయటపడగా, రాళ్ల దాడిలో మీడియా కెమెరామెన్ కాలికి కూడా గాయమైనట్టు తెలిసింది. కాగా, దీనికి ముందు ఘోష్ మాట్లాడుతూ, పోలింగ్ ఏజెంట్లను బూత్‌లలోకి రాకుండా టీఎంసీ గూండాలు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తాను గ్రామాల్లోకి వెళ్లినప్పుడు కొందరు మహిళలు తాము ఓటు వేయగలమో లేదోనంటూ గోడు వెళ్లబోసుకున్నారని, టీఎంసీ గూండాలు ప్రిసైండింగ్ అధికారితో సహా ఏజెంట్లను కూడా పోలింగ్ బూత్‌లలోకి వెళ్లనీయడం లేదని చెప్పారు. ఆదివారం రాత్రి కొన్ని ప్రాంతాల్లోని ప్రజలను ఓటు వేయడానికి బయటకు రావద్దంటూ కూడా టీఎంసీ గూండాలు బెదిరించినట్టు చెప్పారు. కాగా, ఘోష్ అరోపణలను టీఎంసీ కొట్టిపారేసింది. ఓడిపోతానని తెలిసే ఘోష్ ఇలాంటి ఆరోపణలకు దిగుతున్నారని ఆ పార్టీ తప్పుపట్టింది. మహారాష్ట్రలోని బారామతి లోక్‌సభ నియోజకవర్గంలో ఈవీఎంల భద్రతపై ఆ నియోజకవర్గం ఎన్‌సీపీ(ఎస్‌పీ) అభ్యర్థి సుప్రియా సూలే ఆందోళన వ్యక్తం చేశారు. ఓటింగ్ అనంతరం ఈవీఎంలు భద్రపరచిన గిడ్డంగిలో సోమవారం 45 నిమిషాల పాటు సీసీటీవీలను స్విచ్ఛాప్ చేశారని ఆమె ఆరోపించారు. బారామతి నియోజకవర్గంలో సుప్రియా సూలేపై ఆమె కజిన్, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ భార్య సునీతా పవార్ పోటీ చేస్తున్నారు. బారామతి లోక్‌సభ ఎన్నికల పోలింగ్ తర్వాత ఈవీఎంలు ఉంచిన గోదాములో సీసీటీవీలను ఈరోజు ఉదయం 45 నిమిషాలు నిలిపేశారు. ఈవీఎంలు భద్రపరిచిన గోదాములో ఈ పరిణామం చోటుచేసుకోవడం అనుమానాస్పదంగా ఉంది. ఇది అది పెద్ద భద్రతా లోపం' అని సుప్రియ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై



ఎన్నికల ప్రతినిధులను, అధికారులను, జిల్లా యంత్రాగాన్ని సంప్రదించినా సంతృప్తికరమైన జవాబు రాలేదని, ఈవీఎంలు ఉంచిన ప్రాంతంలో టెక్నీషియన్లు కూడా అందుబాటులో లేరని ఆమె తెలిపారు. ఈవీఎంల స్టోరేజీ స్టేటస్‌ను తెలుసుకునేందుకు తన ఎన్నికల ప్రతినిధులను కూడా అనుమతించలేదని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ వెంటనే దీనిని పరిగణనలోకి తీసుకుని సీసీటీవీలు క్లోజ్ కావడానికి కారణాలను వెల్లడించాలని ఆమె కోరారు. ఈ ఘటనకు కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కాగా, ఈవీఎంలు ఉంచిన ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోదాములోని సీసీటీవీ కెమెరాలు ఉదయం 10.30 గంటల నుంచి 11.15 నిమిషాల వరకూ స్విచ్ఛాప్ అయినట్టు సుప్రియ ఎన్నికల ప్రతినిధి లక్ష్మీకాంత్ ఖబియా తెలిపారు. సీసీటీవీలు 24 గంటలూ పనిచేస్తాయని ఎన్నికల అధికారులు చెప్పారని, తమ ప్రతినిధులు అక్కడే ఉంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని ఖబియా చెప్పారు. అయితే సోమవారం సీసీటీవీలు 45 పాటు నిలిచిపోయినట్టు తమకు సమాచారం వచ్చిందని, పోలీసుల దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లడంతో పాటు, బారామతి రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదును అందజేస్తున్నామని అన్నారు. కాగా, గోదాము ఆవరణలో ఎలక్ట్రిక్ పనుల కారణంగా స్వల్పవ్యవధి పాటు కెమెరాల కేబుల్‌ను తొలగించినట్టు ఎన్నికల అధికారులు వివరణ ఇచ్చారు. దీనిపై బారామతి రిటర్నింగ్ అధికారి కవిత ద్వివేది మాట్లాడుతూ, ఎన్‌సీపీ (ఎస్‌పీ) ఫిర్యాదుపై విచారణ చేశామని, గోదాములోని ఒక కేబుల్‌ను ఎలక్ట్రీషియన్ తొలగించడంతో డిస్‌ప్లే యూనిట్ షట్‌డౌన్ అయినట్టు తెలిసిందని చెప్పారు.

## వందరోజుల పాలనకు ఈ ఎన్నికలు రెఫరెండం

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని స్పష్టం చేశారు. మ్యాజిక్ ఫిగర్ రాకపోతే బీజేపీ, ఎన్డీఏకు దేశంలో మద్దతు ఇవ్వడానికి ఎవరూ సిద్ధంగా లేరని సీఎం వెల్లడించారు. బీజేపీ 336 సీట్లలో మాత్రమే పోటీ చేస్తోందని.. 400 సీట్లు ఎట్లా సాధ్యమని ప్రశ్నించారు. 13 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు పీఎంగా పని చేసిన మోదీ.. భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదని విమర్శించారు. దేశంలో మతపరమైన రిజర్వేషన్లు లేవన్నారు. సామాజికంగా వెనుకబడిన వారికి మాత్రమే దేశంలో రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఏపీలో ఎన్డీఏ కూటమి ఎందుకు చెప్పడంలేదని నిలదీశారు. దేశ ప్రజలకు మోదీ మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. ఇండియా కూటమి పేరుతో తాము ప్రజలను ఓట్లు అడుగుతోంటే... మోదీ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందన్నారు. ఎవరు నామ్ దార్.. ఎవరు కామ్ దార్ దీన్నిబట్టి తెలుస్తోందన్నారు. ఎవరు అట్టడుగు వర్గాల ప్రజల కోసం పని చేస్తున్నారో చర్చకు సిద్ధమని అన్నారు. దేశంలో మోదీ వ్యతిరేక వేవ్ నడుస్తోందని.. మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడినా చర్యలు లేవన్నారు. నవనీత్ కౌర్ 15 సెకన్ల కామెంట్స్‌పై చర్యలు లేవని మండిపడ్డారు. బీజేపీ నేతలపై ఎంహెచ్ఏ కంప్లైంట్ చేయదని ప్రశ్నించారు. కానీ ఒక వీడియో వైరల్ కేసులో తమపై ఎంహెచ్ఏ రంగంలోకి దిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్యాప్తు ఏజెన్సీలను బీజేపీ దుర్వినియోగం చేస్తుందనడానికి ఇది నిదర్శనమన్నారు. బీజేపీ వాషింగ్ మెషిన్‌లో చేరగానే కొందరు నాయకుల అవినీతి మరకలు తొలగిపోయా? అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు ఆదాని, అంబానీ డబ్బులు ఇస్తున్నారన్న మోదీని ఒక్కటే అడుగుతున్నా.. ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపి ఆదానీ, అంబానీల ఆఫీసులపై, ఇళ్లల్లో సోదాలు నిర్వహించాలన్నారు. మోదీ ఆరోపణలు నిజమైతే ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదని అడిగారు. రైతు బంధు ఎలా ఇచ్చామో.. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేసి తీరుతామని మరోసారి స్పష్టం చేశారు. రుణమాఫీ ఏమీ అసాధ్యమైన టాస్క్ కాదన్నారు. పార్లమెంట్ ఎన్నికలు తమ వంద రోజుల పాలనకు రెఫరెండమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను దెబ్బతీసి పెట్టుబడులను గుజరాత్‌కు తరలించుకుపోవాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. యూపీ పరిస్థితిని తెలంగాణలో తీసుకురావాలని ప్రయత్నిస్తోందన్నారు. కేసీఆర్‌పై తనకు సానుభూతి ఉందన్నారు. మానసిక ఒత్తిడితో, నిరాశతో భావోద్వేగంతో ఆయన ప్రకటనలు చేస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కూడా కేఏపాల్ లాగే మాట్లాడుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి సెటైర్ విసిరారు.



## ఎన్నికల నిబంధన ఉల్లంఘించిన రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని, బీజేపీ పార్టీ గురించి ఎలా మాట్లాడుతారని రఘునందన్ రావు ప్రశ్నించారు.ఎన్నికల సంఘానికి సీఎం రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేశామన్నారు. ఆయనను సాయంత్రం వరకు గృహ నిర్బంధంలో ఉంచాలని, ఆయన్ని మాట్లాడనియకుండా ఆదేశాలు ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరినట్లు చెప్పారు. ఎన్నికలు ముగిసి ఫలితాల తర్వాత సీఎం మాట్లాడితే బాగుంటుందన్నారు. తెలంగాణలో బీజేపీ డబుల్ డిజిట్ సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆ భయంతోనే తన స్థానానికి ఎక్కడ ఇబ్బంది వస్తోందోనన్న అనుమానంతో ఓటర్లను ప్రలోభపెట్టేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డిపై వెంటనే కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## సిఎం పదవి నుంచి తొలగించాలనడం

# అవివేకం

మొదటిపేజీ తరువాయి..

ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన పక్షంలో జూన్ 5న తాను తీహార్ జైలు నుంచి తిరిగి వస్తానని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సోమవారం ఆశాభావం వ్యక్తం చేశారు. ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరెస్టయి ఎన్నికల ప్రచారం కోసం మూడు వారాల మధ్యంతర బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్ జూన్ 2న తిరిగి తీహార్ జైలుకు వెళ్లవలసి ఉంటుంది. ఏడు దశల లోక్‌సభ ఎన్నికల చివరి దశ జూన్ 1న జరగనున్నది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఆప్ కౌన్సిలర్లను ఉద్దేశించి కేజ్రీవాల్ సోమవారం ప్రసంగిస్తూ తీహార్ జైలులో జుడిషియల్ కస్టడీలో ఉన్న తనను నైతికంగా దెబ్బతీయడానికి, అవమానించడానికి ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. తీహార్ జైలులోని తన సెల్‌లో రెండు సిసిటివి కెమెరాలు ఉన్నాయని, వాటి ద్వారా తన కదలికలను 13 మంది అధికారులు పర్యవేక్షించారని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీకి కూడా సిసిటివి ఫీడ్ వెళ్లేదని, ఆయన కూడా తనను గమనించేవారని కేజ్రీవాల్ ఆరోపించారు. ప్రధాని మోడీ తనపైన ఎందుకు అంత కక్ష పెట్టుకున్నారో తనకు తెలియదని ఆయన చెప్పారు. ఆప్ నాయకులంటే ప్రజలకు గౌరవంతోపాటు అభిమానం ఉందని, మనం చేసే పనులను చూసి బిజెపి నాయకులు భయపడుతున్నారని ఆయన అన్నారు. జూన్ 2న తాను తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, జూన్ 4న జైలులో నుంచే ఎన్నికల ఫలితాలను గమనిస్తుంటానని ఆయన చెప్పారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే జూన్ 5న తాను జైలు నుంచి బయటకు వస్తానని కేజ్రీవాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా..ఆదివారం పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమైన కేజ్రీవాల్ తన అరెస్టు తర్వాత బిజెపి ఎన్నికల ప్రయత్నాలు చేసినప్పటికీ చీలిపోనందుకు వారిని అభినందించారు. తన అరెస్టు తర్వాత చీలిపోకుండా మరింత సంఘటితమైనందుకు ఆప్ ఎమ్మెల్యేలను ఆయన అభినందించారు.

## మొబైల్ టిఫిన్ సెంటర్‌ను ఢీకొన్న బస్సు

మొదటిపేజీ తరువాయి..

వివరాల్లోకి వెళ్తే..రఘునాథపల్లిలో నేషనల్ హైవేపై హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో మొబైల్ టిఫిన్ సెంటర్‌ను అతివేగంతో వచ్చిన ఆర్టీసీ గరుడ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడే టిఫిన్ చేస్తున్న ముగ్గురు వ్యక్తులు స్పాట్‌లోనే మృతి చెందారు. మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సజావుగా ఎన్నికలు..

మొదటిపేజీ తరువాయి..

కలిసి తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఎక్కడైనా సమస్య ఉంటే 1950కి ఫిర్యాదు చేయాలన్నారు. 70 శాతం పోలింగ్ నమోదవుతుందని ఆశిస్తున్నట్లు సీఈవో వికాస్ రాజ్ పేర్కొన్నారు. కొన్ని చోట్ల వర్షాల వల్ల నిర్మల్,ఆదిలాబాద్,ఆసిఫాబాద్‌లో ఇబ్బందులు వచ్చాయన్నారు. 1-2 శాతం ఈవీఎంలు ఆలస్యంగా వెళ్లాయన్నారు. పరిస్థితి





అంతా అదుపులోనే ఉందని తెలిపారు. తెల్లవారుజామున 5:30 గంటలకే మాక్ పోలింగ్ జరిగిందని.. 7 గంటలకు పోలింగ్ స్టార్ట్ అయిందని తెలిపారు. లా అండ్ ఆర్డర్ బాగుందన్నారు. ఈవీఎంలు కొన్ని చోట్ల మొరాయించాయన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీద ఫిర్యాదును చెక్ చేస్తామని సీఈవో వికాస్ రాజ్ వెల్లడించారు. తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ జరిగింది. అతి సమస్యాత్మక నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగియగా.. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో 5 గంటలకు ముగిసింది. అక్కడక్కడ చెదురు ముదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. తెలంగాణలో 61.66 శాతం పోలింగ్ నమోదైంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ సాయంత్రం 4 గంటలకే ముగిసింది. తెలంగాణ రాష్ట్రంలోని 5 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని 13 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసింది. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన ఆసిఫాబాద్, సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ ముగిసింది.

## నేడు వారణాసిలో ప్రధాని మోడీ నామినేషన్

మొదటిపేజీ తరువాయి..

చేయనున్న ప్రధాని మోడీ వెంట ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రోడ్‌షోలో పాల్గొన్నారు. 7వ దశ లోక్‌సభ ఎన్నికలలో జూన్ 1న వారణాసి స్థానానికి పోలింగ్ జరగనున్నది. ప్రధాని మోడీ వరుసగా మూడవ పర్యాయం ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారు. మాత్రాశక్తికి ప్రతిరూపంగా కాషాయ రంగు వస్త్రాలు ధరించి మహిళలు పెద్ద సంఖ్యలో మోడీ ప్రయాణిస్తున్న వాహనం ముందు నడిచారు. మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, మహేశ్వరి, మార్వారీ, తమిళ, పంజాబీ తదితర భాషలకు చెందిన ప్రజలు 11 జోన్లలోని 100 పాయింట్ల వద్ద ప్రధాని మోడీకి ఘనస్వాగతం పలికారు. శంఖనాదాలు, డోలు, డమరుక వాయిద్యాల హోరుతో రోడ్‌షో మార్మోగిపోయింది. రోడ్‌షో మార్గం పొడవునా కాశీ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యక్తుల కటౌట్లను అమర్చారు. సంత్ రవిదాస్ గేట్, అస్సీ, శివాల, సోనార్‌పురా, జంగంబాడి, గోదౌలియా మీదుగా రోడ్‌షో కాశీ విశ్వనాథుని ఆలయం వరకు సాగింది. అనంతరం గంగానదిలో పుణ్య స్నానమాచరించిన మోడీ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం బిఎల్‌డబ్లు అతిథిగృహంలో ప్రధాని మోడీ రాత్రి బసచేశారు. కాశీ విశ్వనాథుని మందిరం నుంచి బయల్దేరిన ప్రధాని మోడీ కాన్వాయ్ మైదాగిన్ చౌరహా, కబీర్‌చౌర, లాహురబీర్ తేలియాబాగ్ తిరాహా, చౌకాఘాట్ చౌరాహా, లక్డీ మండి, కంటోన్మెంట్ ఓవర్‌బ్రిడ్జి, లహర్తరా, మండూవాదీ చౌరహా, కాకర్‌మట్ట ఓవర్‌బ్రిడ్జి ప్రాంతాల మీదుగా బిఎల్‌డబ్లు అతిథిగృహం చేరుకుంది.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967